Crime Mirror QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption


హైదరాబాద్
13-3-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 113

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## అభివృద్ధి, ప్రగతివైపు తెలంగాణ అడుగులు

**రైతుల అభివృద్ధికి అనేక రకాల చర్యలు**

**రుణమాఫీ, రైతుభరోసా వంటి పథకాల అమలు**



- రికార్డుస్థాయిలో 260 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పతి
- తెలంగాణ అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం ఉంది
- గేమ్‌ఛేంజర్‌గా మహాలక్ష్మి పథకం నిలిచింది
- యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు
- తెలంగాణ అసెంబ్లీలో గవర్నర్ జిష్టుదేవ్ వర్మ ప్రసంగం
- సభకు హాజరైన విపక్షనేత కెసిఆర్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** అభివృద్ధి, ప్రగతివైపు తెలంగాణ అడుగులు వేస్తోందని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రశంసించారు. మా ప్రభుత్వం సామాజిక న్యాయం సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. తెలంగాణకు రైతులే ఆత్మ అని, వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామని, ప్రజల కోసం నిరంతరం శ్రమించే వాళ్లే అన్నదాతలు అని జిష్ణుదేవ్ వర్మ కొనియాడారు. 260 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పతి చేసి దేశంలోనే తెలంగాణ రికార్డు సృష్టించిందని ప్రశంసించారు.

- మిగతా 2వ పేజీలో



## మార్చి 27 వరకు అసెంబ్లీ సమావేశాలు

**17,18 తేదీల్లో బిసి రిజర్వేషన్లపై చర్చ**

**19న బడ్జెట్..21,22 తేదీల్లో చర్చ**

**బిఎఎసి సమావేశంలో నిర్ణయం**

- మిగతా 2వ పేజీలో


## తెలంగాణ ప్రతినిధుల విషయం తేల్చండి

**చంద్రబాబుకుకొండా సురేఖ లేఖ**



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):**తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖల అమలు విషయమై తితిదే అధికారులకు స్పష్టమైన సూచనలు ఇవ్వాలని ఏపీ సీఎం చంద్రబాబునాయుడుకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ విన్నవించారు.

- మిగతా 2వ పేజీలో



## ప్రభుత్వ విద్యారంగం తీరు అధ్వాన్నం

- ప్రైవేటు రంగంతో పోటీపడలేక పోతున్నారు
- విద్యారంగానికి పెద్దపీట వేస్తున్నాం
- లెక్చరర్లు కళాశాలను తీర్చిదిద్దాలి
- గత పాలనలో నిరుద్యోగ సమస్య తీవ్రం
- అధికారంలోరి రాగానే 55 రోజుల్లో నియామకాలు
- ఉద్యోగ నియామకపత్రాలు అందించిన సిఎం రేవంత్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణలోని ఇంటర్ కాలేజీలను గొప్పగా తీర్చి దిద్దాల్సిన బాధ్యత జూనియర్ లెక్చరర్ల మీద ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం విద్యారంగానికి పెద్ద పీట వేస్తున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వంతో పోలిస్తే తమ ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు వేగంగా చేపట్టిందన్నారు.

- మిగతా 2వ పేజీలో

## గాంధీభవన్‌లో ప్రెస్‌మీట్‌లా గవర్నర్ ప్రసంగం

- గవర్నర్ చేత అన్నీ అబద్దాలు చెప్పించారు
- పంటలు ఎండుతున్నా ఎక్కడా ప్రస్తావన లేదు
- మీడియా పాయింట్ వద్ద కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** గాంధీ భవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ప్రెస్‌మీట్‌లా గవర్నర్ ప్రసంగం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారకరామారావు విమర్శించారు. గవర్నర్ ప్రసంగం అనంతరం శాసనసభ మీడియా పాయింట్‌లో విలేకరులతో మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన 420 హామీలు ఈ ప్రభుత్వం, ఆరు గ్యారంటీల గురించి ఏమైనా కొత్త విషయాలు చెబుతారేమోనని అనుకున్నామన్నారు. 'గత 15నెలల పేలవమైన, అట్టర్ లాప్ పరిపాలన గురించి

- మిగతా 2వ పేజీలో



9లో

## మహిళాసాధికారిత టిడిపి పేటెంట్

- ఎన్టీఆర్ నుంచే మహిళా సంక్షేమానికి పెద్దపీట
- విద్యాఉద్యోగాల్లో 33శాతం రిర్వేషన్లు మా ఘనతే
- తల్లికి, చెల్లికి ఆస్తులను పంచి ఇవ్వని వ్యక్తి పాలన చేశాడు
- డీలిమిటేషన్‌తో 75మంది మహిళలకు అసెంబ్లీలో చోటు
- మహిళా సాధికారతపై అసెంబ్లీలో సిఎంచంద్రబాబు





# మార్చి 27 వరకు అసెంబ్లీ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు మార్చి 27 వరకు జరుగుతాయి. 14న హోలీ, 16న ఆదివారం, 20, 23న సెలవులు ఉన్నాయి. ఈ నాలుగు రోజులు మినహాయించి 12 రోజులు సమావేశాలు జరగబోతున్నాయి. చాలా రోజుల తర్వాత మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారు. బడ్జెట్ సమావేశాల్లో పాల్గొంటారని కెటిఆర్ ఇప్పటికే ప్రకటించారు. అటు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీసీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును 15వ తేదీన ప్రవేశపెట్టబోతోంది. 17, 18వ తేదీల్లో బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణపై ప్రత్యేకంగా చర్చలు జరుపుతారు. కీలకమైన బడ్జెట్ ను 19వ తేదీన ఆర్థిక శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రవేశ పెడుతారు. 20వ తేదీన సెలవు కాబట్టి 21, 22వ తేదీల్లో బడ్జెట్ మీద చర్చిస్తారు. 24 , 25, 26వ తేదీల్లో పద్దులపై చర్చలు జరుపుతారు. చివరగా 27వ తేదీన ద్రవ్య వినిమయ బిల్లును ప్రవేశ పెడుతారు. ఈ సమావేశాలు అత్యంత కీలకం కానున్నాయి. ఎందుకంటే బీసీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం బీసీలంతా ఎదురు చూస్తున్నారు. ఈ బిల్లులో బీసీ రిజర్వేషన్ల కోటాపై స్పష్టత వస్తే కీలక పరిణామాలు చోటుచేసుకుంటాయి. అంతే కాకుండా కేసీఆర్ ఓడిపోయిన తర్వాత మొదటిసారి అసెంబ్లీలో ప్రసంగించబోతున్నారు. ప్రతిపక్షాలకు ధీటుగా సమాధానాలు చెప్పాలని రేవంత్ ప్రభుత్వం కసరత్తులు స్టార్ట్ చేసింది. కాబట్టి గతంలో జరిగిన సమావేశాల కంటే ఈ సమావేశాలు మరింత వేడెక్కడం ఖాయం. స్పీకర్ గడ్డం ప్రసాదకుమార్ అధ్యక్షతన జరిగిన బిఎసి సమావేశంలో అసెంబ్లీ పనిదినాలపై చర్చించారు. అసెంబ్లీలో స్పీకర్ ఛాంబర్‌లో స్పీకర్ గడ్డం ప్రసాద్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈనెల 27 వరకు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. గురువారం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానాన్ని ప్రవేశపెట్టి.. దానిపై చర్చించి ఆమోదం తెలుపనున్నారు. అలాగే 14న హోలీ పండుగ నేపథ్యంలో సెలవు ప్రకటించారు. 16న ఆదివారం. 17న ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధతపై చర్చించనున్నారు. 18న బీసీ కులగణన, రిజర్వేషన్లపై చర్చ జరుగనుంది. 21నబడ్జెట్‌పై చర్చించనున్నారు. అలాగే మూడు రోజుల పాటు పద్దులపై చర్చ జరుగనుంది. 27న ద్రవ్యవినిమయ బిల్లుకు ఆమోదం తెలుపుతారు. దాదాపు 11 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరుగనున్నాయి. కనీసం 20 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని స్పీకర్ దృష్టికి బీఆర్ఎస్ నేతలు తీసుకెళ్లారు. అయితే ఈనెల 27 వరకు సభను నిర్వహించాలని బీఏసీలో నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్ నుంచి హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి, బిజెపి నుండి మహేశ్వర్ రెడ్డి, సీపీఐ నేత కూనంనేని సాంబశివరావు, ఎంఐఎం నుంచి అక్బరుద్దీన్ ఓవైసీ హాజరయ్యారు.

# తెలంగాణలో మండే కాలం

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): మార్చి 13 నుంచి తెలంగాణలో ఎండలు కాక పుట్టించనున్నాయని వాతావరణశాఖ హెచ్చరించింది. వేడి గాలులతో, వడగాల్పులతో వాతావరణం మార్చిలోనే మే నెల ఎండలను తలపించనుంది. హైదరాబాద్ నగరంలో పగటి పూట ఉష్ణోగ్రతలు 39 డిగ్రీల నుంచి 41 డిగ్రీల వరకూ నమోదు కానున్నాయి. హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి, యాదాద్రి, మెదక్, సిద్ధిపేట్, సిరిసిల్ల, కామారెడ్డి, జనగామ, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 39 డిగ్రీల నుంచి 41 డిగ్రీల వరకూ నమోదు కానుంది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, నిజామాబాద్, నిర్మల్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నారాయణ్ పేట్, వనపర్తి, గద్వాల్ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 41 డిగ్రీల నుంచి 43 డిగ్రీల సెల్సియస్ వరకూ నమోదవుతుందని వాతావరణ శాఖ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎండలు మండుతున్నాయి. వేసవికాలం ప్రారంభమైన మొదట్లోనే టెంపరేచర్ 40 డిగ్రీలకు చేరువలో ఉంది. మరో రెండు నెలలు వేసవి కాలం ఉండడంతో ప్రస్తుత ఉష్ణోగతలను చూసి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. గతేడాదితో పోలిస్తే ఈసారి ఎండలు ఎక్కువగా ఉంటాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. గత మూడునాలుగు రోజుల నుంచి సూర్యాపేట జిల్లాలో నాలుగు ప్రాంతాల్లో 38 డిగ్రీలకు పైగా, 10 ప్రాంతాల్లో 37 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరోవైపు వర్షాభావ పరిస్థితుల కారణంగా బోరుబావుల్లో నీరు తగ్గిపోయి పంటలు ఎండిపోతున్నాయి. ఏప్రిల్, మే నెలల్లో సాధారణంగా 35 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. కానీ మార్చి రెండో వారంలోనే 35 డిగ్రీలకు చేరుకొని ఆ తర్వాత 40కి అటు ఇటుగా నమోదవుతుంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మార్చి 4న 39.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అంతకుముందు వారం రోజులుగా సాధారణ ఉష్ణోగ్రతలు ఉన్నాయి. ఈనెల 1న 33 డిగ్రీలు, 2న 35 డిగ్రీలు, 3న మరో రెండు డిగ్రీలు పెరిగి 37కు చేరింది. ఈనెల 4న ఏకంగా 39.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. బుధవారం నాలుగు మండలాల్లో 38.03 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ఈ ఎండాలను చూస్తున్న జనం రానున్న రోజుల్లో ఎలా ఉంటుందోనని భయపడుతున్నారు.



# తెలంగాణ ప్రతినిధుల విషయం తేల్చండి

(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు ఆమె బాబుకులేఖ రాశారు. 'తిరుమల వెంకన్న దర్శనం కోసం తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల సిఫార్సు లేఖలను అనుమతించాలని నిర్ణయించడం సంతోషం కలిగించింది. అయితే, టిటిడే అధికారులు మీ ఆదేశాలను సరిగ్గా పట్టించుకోవడం లేదు. భక్తులకు ఇబ్బంది లేకుండా ఈ విషయంలో టిటిడేకు సత్వరమే సూచనలు ఇవ్వాలని కోరుతున్నాం' అని చంద్రబాబుకు ఆమె విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ విద్యారంగం తీరు అధ్వాన్నం

(మొదటి పేజీ తరువాయి)

గత ప్రభుత్వం సాగదీసి నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణమైందని.. కానీ తాము మాత్రం 55 రోజుల్లోనే నియామకాలు పూర్తి చేశామని రేవంత్ చెప్పుకొచ్చారు. కొత్తగా ఉద్యోగాలు పొందిన 1292 మంది జూనియర్ లెక్చరర్లకు, 240 మంది పాలిటెక్నికల్ లెక్చరర్లకు రవీంద్ర భారతిలో సీఎం రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యా ప్రమాణాలు పడిపోవడం ఆందోళనకరమన్నారు. కొత్తగా నియామకమైనవారు తెలంగాణ భవిష్యత్‌ను తీర్చిదిద్దాలని సూచించారు. ఉద్యోగాలపై కోర్టుల్లో చిక్కుముడులు విప్పుతూ సమస్యలు పరిష్కరిస్తున్నా మన్నారు. తెలంగాణలో ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీలతో గవర్నమెంట్ విద్యాలయాలు పోటీ పడలేకపోవడం బాధాకరం అన్నారు. ప్రైవేట్ స్కూళ్లలో చదువు చెప్పే వారికన్నా గవర్నమెంట్ లెక్చరర్లకే ఎక్కువ నాలెడ్జ్ ఉందని.. అయినా రిజల్ట్ వారికంటే తక్కువ రావడంపై శ్రద్ధ పెట్టాలన్నారు. ప్రైవేట్ సంస్థలకు ధీటుగా ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీలను తీర్చి దిద్దాలని చెప్పుకొచ్చారు. ఒక ఇంట్లో ప్రభుత్వ ఉద్యోగం వస్తే..ఆ కుటుంబ భవిష్యత్ మారిపోతుందని.. వారి కష్టాలన్నీ తొలగిపోతాయని వివరించారు. భవిష్యత్ లో మరిన్ని నోటిఫికేషన్లు ఇచ్చి తాము ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటామన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడటంలో నిరుద్యోగుల పాత్ర కీలకం అని గుర్తు చేశారు.ఉద్యోగ బాధ్యతలు చేపడుతున్న వారికి సీఎం అభినందలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన మాటల ప్రకారం 57,946 ఉద్యోగ నియామకాలు చేపట్టామని గర్వంగా చెబుతున్నామన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో అయినా మొదటి సంవత్సరంలోనే 50 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు చేపట్టిన రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో అభివృద్ధి పథంలో నడిస్తే భవిష్యత్‌తరాల అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు. తెలంగాణ ఉద్యమానికి నిరుద్యోగం కూడా ఒక కారణమన్నారు. తెలంగాణ సాధనలో నిరుద్యోగులది కీలకపాత్ర అని చెప్పుకొచ్చారు. కేసీఆర్ కుటుంబంలో ఉద్యోగాలు పోవడం వల్లే ఇప్పుడు నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఉద్యోగ నియామకాలు చేపట్టలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 50 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టామని తెలిపారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని గ్రహించాలన్నారు. 55 రోజుల్లోనే 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామన్నారు. విద్యార్థులపై ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదని.. అది వారి భవిష్యత్‌కు పెట్టుబడి అని చెప్పుకొచ్చారు. తెలంగాణలో విద్యా ప్రమాణాలు పెంచాలని తెలిపారు. ప్రభుత్వ స్కూళ్లలో విద్యాప్రమాణాలు పెంచేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను నిర్మించబోతున్నామన్నారు. ఇటీవలే 55 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కోసం రూ.11000 కోట్లు కేటాయించామని తెలిపారు. విద్యార్థి, నిరుద్యోగుల్లో నైపుణ్యాన్ని పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని సీఎం చెప్పారు. చదువుతో పాటు సాంకేతిక నైపుణ్యం ఉండాలన్నారు. ప్రపంచమంతా



తెలంగాణ వైపు చూస్తోందన్నారు. ఐటీ, ఫార్మా రంగాల్లో ప్రపంచానికే తెలంగాణ నుంచి ఎగుమతులు జరుగుతున్నాయన్నారు. చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. క్రీడలు మన దేశ ప్రతిష్టను పెంపొందిస్తాయని చెప్పుకొచ్చారు. క్రికెటర్ సిరాజ్‌కు డీఎస్పీ ఉద్యోగం కల్పించామన్నారు. బాక్సర్ నిఖత్ జరీన్‌కు గ్రూప్–1 ఉద్యోగం ఇచ్చామన్నారు. పారాలింపిక్స్ క్రీడాకారిణి దీప్తికి గ్రూప్–2 ఉద్యోగం ఇచ్చామని అన్నారు. కొంతమంది స్టేచర్ స్టేచర్ అని మాట్లాడుతున్నారని.. స్టేచర్ ఉందని విర్రవీగినవారు స్ట్రెచర్ మీదకు వెళ్లారన్నారు. స్టేచర్ అనేది స్థానానికి తప్ప వ్యక్తులకు ఉండదని తెలిపారు. కేసీఆర్ తమకు వారసత్వంగా ఇచ్చింది అప్పులు, తప్పులు మాత్రమే అని అన్నారు. ప్రతీ నెలా రూ. 6500 కోట్లు కేసీఆర్ చేసిన అప్పులు తప్పులకే సరిపోతుందన్నారు. రాష్టానికి కేసీఆర్ ఆర్థికంగా క్యాన్సర్ ఇచ్చారని.. క్యాన్సర్ ముదురుతుంటే రాష్ట్రం దివాళా తీసిందంటారా అని అంటున్నారని.. వాస్తవాన్ని ఎన్నాళ్ళు దాచిపెడతారని అన్నారు. తాను వాస్తవాలు చెబుతుంటే? దిగిపో దిగిపో అని మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబం మొత్తం ఫ్యామిలీ ప్యాకేజ్‌లా అబద్దాలు మాట్లాడుతున్నారన్నారు. 'అబద్దాల ప్రాతిపదికన తాను రాష్టాన్ని నడపను. వాస్తవాలు మీతో పంచుకుని రాష్టాభివృద్ధికి కృషి చేస్తా. తెలంగాణలో భావితరాల భవిష్యత్ నిర్మాణానికి మీ సహకారం అవసరం. ఎంతసేపు సీఎం కుర్చీని లాక్కుంటామంటే ఎలా.. నన్ను పనిచేయనివ్వాలి కదా మీరు' అంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రరభాకర్, కేశవరావు, మేయర్ గద్వాల విజయలక్ష్మి, సిఎస్ శాంతికుమారి, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, ప్రగతివైపు తెలంగాణ అడుగులు

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు బుధవారం ఉదయం గవర్నర్ ప్రసంగంతో ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రసంగించారు. తెలంగాణ భౌగోళిక ప్రాంతమే కాదని, ఒక భావోద్వేగ ప్రాంతమని, స్థిరత్వం, దృఢ సంకల్పానికి గుర్తు తెలంగాణ అని అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం ఉందని, రైతులకు మద్దతివ్వడం వారిని శక్తిమంతులుగా తీర్చిదిద్దడమే తమ బాధ్యత అని, దేశంలోనే అత్యధికంగా ధాన్యం పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని తెలియజేశారు. రైతులకు రుణమాఫీ చేశామని, ఇదే రైతుల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. 25.35 లక్షల మంది రైతులకు ప్రయోజనం కల్పించామని, ఎకరానికి రూ.12 వేల చొప్పున రైతులకు అందిస్తున్నామని, రైతు నేస్తం అమలు చేస్తున్నామని, వరికి రూ.500 చొప్పున బోనస్ ఇస్తున్నామని, రైతుల కోసం వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేశామన్నారు. గేమ్‌ఛేంజర్‌గా మహాలక్ష్మి పథకం నిలిచిందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణి కల్పిస్తున్నామని జిష్ణుదేవ్ వర్మ వివరించారు. ఘనమైన సంస్కృతి నిలయం తెలంగాణ అని అన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రైతుల అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రజల కోసం గద్దర్, అంజయ్య వంటి ఎందరో కృషి చేశారన్నారు. జననీ జయకేతనం రాష్ట్ర గీతంగా చేసుకున్నామని తెలిపారు. సామాజిక న్యాయం, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరించుకున్నామన్నారు. తెలంగాణ ప్రజల కలల సాకారానికే ఈ బడ్జెట్ అని అన్నారు. ప్రజలే కేంద్రంగా పాలన కొనసాగుతోందని గవర్నర్ వెల్లడించారు. ల్గ÷తులకు మద్దతివ్వడం, వారిని శక్తిమంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. దేశంలోనే ధాన్యం పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. రైతులకు రుణమాఫీ చేశామని.. ఇదే రైతుల పట్ల చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. 23.35 లక్షల మంది రైతులకు ప్రయోజనం కల్పించామని తెలిపారు.

ప్రజలే కేంద్రంగా పాలన సాగుతోందని, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతులు, మహిళలు, యువతకు అన్ని విధాలా సహకారం అందిస్తామని చెప్పారు. రైతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ఘనమైన సంస్కృతికి నిలయం తెలంగాణ అని పేర్కొన్నారు. తెలంగాణ

పురోగమించడమే కాదు.. రూపాంతరం చెందుతోందన్నారు. సమ్మిళిత, స్వయం సమృద్ధి, సాధికార తెలంగాణ విజన్‌తో పని చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి, సమృద్ధికి దిక్సూచిగా ఉండేలా తెలంగాణ నమూనా ఉండాలని, తెలంగాణ భౌగోళిక పాత్రమే కాదు.. ఒక భావోద్వేగమన్నారు. తెలంగాణ స్థిరత్వం, దృఢసంకల్పానికి గుర్తు అన్నారు.రైతుల స్వేదం, కష్టం మన ప్రజలను పోషిస్తోందన్నారు. 260లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తితో దేశంలోనే తెలంగాణ రికార్డు సృష్టించిందని తెలిపారు. ఇది మన రైతుల స్థిరత్వం, అంకిత భావానికి ఓ సాక్ష్యమన్నారు. రూ.2లక్షల పంట రుణమాఫీని అమలు చేస్తున్నట్లు గవర్నర్ పేర్కొన్నారు. ఇది ప్రభుత్వం చేసిన వాగ్దానాల నిర్దిష్ట కాల అమలుకు సాక్ష్యమన్నారు. రైతు భరోసా కింద నేరుగా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా యువతకు సాధికారత లభిస్తోంది. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా అగ్రశ్రేణి శిక్షణ అందుతోంది. సివిల్ సర్వీసు పరీక్షల ఆశావహుల కోసం రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం తెచ్చాం. గతేడాది 55 వేల మందిగా పైగా యువత పభుత్వోద్యోగాలు పొందారు. ఆరోగ్యశ్రీ పథకం కవరేజీ రూ.10 లక్షల వరకు పెంచాం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు బిల్లు ప్రతిపాదించాం. ఎస్సీ ఉపవర్గీకరణ కోసం బిల్లును ప్రవేశపెట్టనున్నామని గవర్నర్ అన్నారు. గవర్నర్ ప్రసంగం అనంతరం శాసనసభ గురువారానికి వాయిదా పడింది. సమావేశాలకు ప్రతిపక్ష నేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు హాజరయ్యారు. గవర్నర్ ప్రసంగిస్తున్న సమయంలో విపక్ష సభ్యులు నిరసనలు వ్యక్తం చేశారు.

# గాంధీభవన్‌లో ప్రెస్‌మీట్‌లా గవర్నర్ ప్రసంగం

(మొదటి పేజీ తరువాయి)

ప్రాయశ్చిత్తం చేసుకునేవిధంగా గవర్నర్ ప్రసంగం ఉంటుందని భావించాం. ఇది గవర్నర్ ప్రసంగం లేదు. ఒకమాటలో చెప్పాలంటే గాంధీ భవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ప్రెస్‌మీట్‌లా ఉంది తప్పా.. గవర్నర్ ప్రసంగంలా లేదు. గవర్నర్ నోటి వెంట ఒకటికాదు రెండు చాలా అబద్దాలు చెప్పించారు. గవర్నర్ నోటివెంట అసత్యాలు పలకాల్సి రావడంపై బాధపడుతున్నాం. కాంగ్రెస్ సర్కారు ఘోర వైఫల్యం వల్ల ఈ రోజు రాష్ట్రంలో రైతాంగం ఆందోళనలో ఉందని కేటీఆర్ తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడికక్కడ పంటలు ఎండిపోతున్నయ్. ఇప్పటికే 480 పైచీలుకు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. కనీసం ఒక మాట రైతులకు స్వాంతన చేకూర్చే, ఉపశమనం, భరోసా ఇచ్చేమాట గవర్నర్ నోటినుంచి వస్తుందేమోననని ఆశించాం. పంటలు ఎండిపోకుండా కాపాడుతాం. పంటలకు నీరు ఇస్తాం. బుద్ధి తెచ్చుకున్నాం. ఇకనైనా బుద్ధితో మెదులుతామని చెప్పి ఒక్క మాట చెబుతారని అనుకున్నాం. వారి నోటివెంట ఒక్క మాట రాలేదు. అసలు ఈ రోజు వరకు రాష్ట్రంలోని ఏ గ్రామంలో కూడా 25శాతం నుంచి 30శాతానికి మించి రుణమాఫీ జరుగలేదు. దీనిపై పోయిన శాసనసభలో ప్రభుత్వాన్ని అడిగినం. సీఎం సొంత ఊరికి పోదామా? సొంత నియోజకర్గానికి పోదామా? ప్లేస్, సమయం మీ ఇష్టం.. ఊరు మీష్టం అని చెప్పాం. ఒక ఊరిలో వందశాతం రుణమాఫీ జరిగితే మేం అందరం రాజీనామా చేస్తామని చెప్పాం. కానీ, మళ్లీ ఈ రోజు గవర్నర్ నోటివెంట రుణమాఫీ అయిపోయింది.. లక్షలాది మంది రైతులు సంతోషంగా ఉన్నరని గవర్నర్‌తో అబద్దాలు చెప్పించి.. గవర్నర్ స్థాయిని సైతం దిగజార్చి మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం తన భ్రష్టత్వాన్ని, నీచత్వాన్ని బయటపెట్టుకుంది' అంటూ కేటీఆర్ మండిపడ్డారు. పెట్టుబడి సాయం అందని రైతులు, రుణమాఫీ కాక.. కేసీఆర్ హయాంలో ఉన్న రైతుబంధును సైతం కనీసం అమలు చేసే పరిస్థితి లేక ఆగమాగమైపోతుంటే.. రైతుబంధు మొత్తం అందింది.. అది మాత్రమే కాకుండా రైతు కూలీలకు సహాయం చేస్తున్నామని గవర్నర్ నోటి వెంట అబద్దాలు చెప్పించడమంటే గవర్నర్‌కు కూడా అవమానం. గవర్నర్ దీన్ని గుర్తించాలి. సాగునీటి సంక్షోభం రోజురోజుకు తీవ్రమవుతుంది. కేసీఆర్‌పై ద్వేషంతో, బీఆర్ఎస్‌పై గుడ్డి కోపంతో మేడిగడ్డకు మరమ్మతులు చేయకుండా 15నెలలు ఎండపెట్టడం వల్ల గోదావరి పరీవాహక ప్రాంతంలో ఎండిపోతున్న ప్రతి ఎకరా పంటకు బాధ్యత తీసుకోవాల్సింది రేవంత్‌రెడ్డి అనే ఈ ముఖ్యమంత్రి. రేవంత్‌రెడ్డి అనే చేతగాని ముఖ్యమంత్రి వల్ల రాష్ట్రంలో లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండుతున్నాయి. పంట ఎండిపోయి రైతులు అవస్థలుపడుతున్న రైతులు.. పంటలకు నిప్పుపెట్టుకుంటున్నరు రైతులు, పొలాల్లో గొర్రెలు మేకలను మేపుతున్న రైతులు గవర్నర్ ప్రసంగం నుంచి ఒక్క మాట కోసం ఇవాళ ఎదురుచూశారు. మేం పంటలు ఎండిపోకుండా కాపాడుతాం.. మేం ఉన్నాం.. ఈ ప్రభుత్వం మీకు భరోసా ఇస్తుంది. మేడిగడ్డను రిపేర్ చేస్తాం. ఇన్నిరోజులు కేసీఆర్‌పై కోపంతో తప్పు చేశామని ప్రాయశ్చిత్తం చేసుకుంటరనుకున్నామని.. కానీ, ఆ సోయి ఈ ప్రభుత్వానికి లేదు.

# కోటరీ గుప్పటిట్లో జగన్

అమరావతి, (క్రైమ్ మిర్రర్): జగన్ చుట్టూ కోటరీ ఉందని.. ఆ కోటరీ వల్లే ఆయనకు తాను దూరమైనట్లు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. జగన్ మనసులో స్థానం లేదని తెలిశాక తన మనసు విరిగిపోయిందన్నారు. అందుకే పార్టీ నుంచి వెళ్లిపోతున్నానని జగన్‌కు చెప్పినట్లు సాయిరెడ్డి పేర్కొన్నారు. కాకినాడ పోర్టు అక్రమాల కేసులో సీఐడీ విచారణ ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'కోటరీ నుంచి బయటపడితేనే జగన్‌కు భవిష్యత్తు ఉంటుంది. జగన్ చుట్టూ కొందరు నేతలు కోటరీగా ఏర్పడ్డారు. జగన్‌ను కలవాలంటే ఈ కోటరీకి లాభం చేకూర్చాలి. నాయకుడు అనేవాడు చెప్పుడు మాటలు నమ్మకూడదు' అని వ్యాఖ్యలు చేశారు. 'కాకినాడ పోర్టులో వ్యాపారం చేశారా? లేదా? అన్న విషయం తనకుకు తెలియదని సీఐడీ విచారణలో చెప్పానని అన్నారు. . గతంలో సీబీఐ, ఈడీ కేసుల్లో జేడీ లక్ష్మీనారాయణ నన్ను ఏ2గా చేర్చారు. ఇప్పుడు కాకినాడ పోర్టు కేసులో కూడా ఏ2 ఉంచారు. అంతే తప్ప నేను చేసిందేమీ లేదు.ఈ కేసు రిజిస్టర్ అయినప్పుడు వైసీపీలోనే ఉన్నాను. అప్పుడు నాకు పూర్తి వివరాలు తెలియవని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిని కేసు నుంచి పక్కకు తప్పించడానికి మీరూ, విక్రాంత్‌రెడ్డి ప్రయత్నం చేస్తున్నారా' అని అడిగారు. అవన్నీ నాకు తెలియవని చెప్పాను. నేను ఒక్కటే చెబుతున్నా, మా అల్లుడు శరత్ చంద్రారెడ్డి కంపెనీ విషయంలో నేను జోక్యం చేసుకోను. ఎవరికీ ఉద్యోగం కూడా ఇవ్వమని అడగను. నాకు కుటుంబ బంధాలే ముఖ్యం. జగన్ మోహన్‌రెడ్డి ప్రమేయ ఉందా? అని అడిగారు. నాకు తెలిసినంత వరకూ కేవీరావు, శరత్ చంద్రారెడ్డికి డీల్ చేసింది.. కర్త కర్మ క్రియ విక్రాంత్‌రెడ్డేనని చెప్పాను. అవసరమైతే పిలుస్తామని అన్నారు. ఈ కేసు ఇక్కడితో ఆగినా, ఆగకపోయినా నాకు వచ్చే నష్టం లేదు. నేను కేవీరావుతో మాట్లాడినట్లు నిరూపించండి.




# గవర్నర్ ప్రసంగం అంటే గౌరవం లేదా

## బీఆర్ఎస్ నేతల తీరు దుర్మార్గం

## మండిపడ్డ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** వర్నర్ ప్రసంగాన్ని అవహేళన చేయడం తగదని, కనీసం గవర్నర్ ప్రసంగాన్ని గౌరవించే సంస్కృతి కూడా బీఆర్ఎస్ నేతలకు లేకుండా పోయిందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ, బీఆర్ఎస్ నేతల తీరును తీవ్రంగా విమర్శించారు. గబీఆర్ఎస్ నేతలు ప్రభుత్వంపై విమర్శలు చేయడానికి ముందుగా అసెంబ్లీకి హాజరై సలహాలు, సూచనలు ఇవ్వాలని ప్రభుత్వ విప్ సూచించారు. ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను పట్టించుకోవడం లేదని, వారు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని ఆయన పేర్కొన్నారు. ప్రజలు వారి తీరును గమనిస్తున్నారని, విపక్షంగా వారు సరిగ్గా వ్యవహరించాల్సిన అవసరం ఉందని అన్నారు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నారని ఐలయ్య పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ, కులగణన వంటి కీలక నిర్ణయాలతో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. అయితే, ఈ కులగణనలో కల్వకుంట్ల కుటుంబ సభ్యులు పాల్గొనకపోవడం దుర్మార్గమన్నారు. కేసీఆర్ ప్రభుత్వం హయాంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని ఆరోపిస్తూ, కాళేశ్వరం ప్రాజెక్టు పేరు మీద భారీగా కమిషన్లు దండుకున్నారని బీర్ల ఐలయ్య విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యబద్ధంగా పాలన సాగిస్తుందని, గత 10 ఏళ్ల పాలనలో బీఆర్ఎస్ మిగిల్చిన అప్పులను తగ్గించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్లు రుణమాఫీ చేసినట్లు పేర్కొన్నారు.



# అసెంబ్లీ సమావేశాలకు కెసిఆర్ హాజరు

## స్వాగతించిన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ అసెంబ్లీకి హాజరయ్యారు. దాదాపు 50 నిమిషాలు ముందుగానే అసెంబ్లీకి వచ్చారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు స్వాగతం పలికారు. అయితే గత పదిహేను నెలలుగా ప్రధాన ప్రతిపక్షనేతగా కేసీఆర్ అసెంబ్లీకి రావడంలేదన్న విమర్శల నేపథ్యంలో.. ఈసారి అసెంబ్లీకి హాజరుకావాలని నిర్ణయించుకున్నారు. . ఇందులో భాగంగా 50 నిమిషాలు ముందుగానే కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారు. అసెంబ్లీకి వచ్చిన కేసీఆర్.. ముందుగా అసెంబ్లీ ఇన్నర్ లాబీలోని బీఆర్ఎస్ఎల్పీలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో అధినేత సమావేశమయ్యారు. అయితే కేసీఆర్ అసెంబ్లీకి వచ్చినా పలువు పార్టీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్సీలు సమయానికి సభకు రాలేదు. మంగళవారం జరిగిన ఎల్పీ సమావేశంలో బీఆర్ఎస్ సభ్యులంతా ముందుగానే అసెంబ్లీకి రావాలని కేసీఆర్ ఆదేశించిన విషయం తెలిసిందే. అయినప్పటికీ ఆ పార్టీలోని పలువురు సభ్యులు మాత్రం తీరుమార్చుకోని పరిస్థితి.మరోవైపు బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో ప్రతిపక్షనేత కేసీఆర్‌ను అశ్వారావుపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆదినారాయణ కలిశారు. మర్యాదపూర్వకంగానే కేసీఆర్‌ను కలిశానని కాంగ్రెస్ ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు. గతంలో ఆదినారాయణ బీఆర్ఎస్‌లో పనిచేశారని ఈ సందర్భంగా కేటీఆర్ అన్నారు. అయితే అసెంబ్లీ లాబీలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో మాజీ మంత్రి కేటీఆర్ (ఈనీసప।స ఓతినితిబబి।స ఐ÷ఃఖీ) ముచ్చటించారు. ముఖ్యమంత్రి పేరు ఏంటంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆదినారాయణను అడిగారు కేటీఆర్. రేవంత్ రెడ్డి అంటూ ఎమ్మెల్యే సమాధానం ఇచ్చారు. అయితే బీఆర్ఎస్ ప్రోడక్ట్ కాబట్టి సరైన సమాధానం చెప్పారంటూ కేటీఆర్ టీజ్ చేశారు. అయితే 2014 ఎన్నికల్లో అశ్వారావుపేట నుంచి బీఆర్ఎస్ తరవున ఆదినారాయణ పోటీ చేసిన విషయం తెలిసిందే.

# గవర్నర్ ప్రసంగంలో కొత్తదనం ఏమీ లేదు

## గ్యారెంటీలపై గాంధీ కుటుంబం హామీ ఇవ్వాలి: ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** గవర్నర్ ప్రసంగంలో కొత్తదనం ఏమీ లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. గాంధీ కుటుంబానికి కేవలం ఎన్నికల సమయంలోనే తెలంగాణ గుర్తొస్తుందా ? అంటూ ప్రశ్నించారు. ప్రభుత్వం విఫలమవుతున్న నేపథ్యంలో గాంధీ కుటుంబం బాధ్యత తీసుకోవాలన్నారు. గాంధీ కుటుంబం సంతకాలు చేసిన గ్యారెంటీలను చూసే ప్రజలు ఓట్లు వేశారని.. స్థానిక కాంగ్రెస్ నాయకులను చూసి ప్రజలు ఓట్లు వేయలేదన్నారు. బాధ్యత తీసుకొని గాంధీ కుటుంబం తెలంగాణ ప్రజలకు జవాబు చెప్పాలన్నారు. గవర్నర్ ప్రసంగాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎన్నికల సమయంలో గాంధీ కుటుంబం వచ్చి ఇచ్చిన హామీల అమలుపై ప్రస్తావనే లేదని.. అబద్ధాలనే మళ్లీ అందమైన భాషలో చెప్పే ప్రయత్నం చేశారని విమర్శించారు. సమావేశాల్లో ప్రభుత్వాన్ని ఎండగడుతామన్నారు. రూ.లక్షా50వేల కోట్ల అప్పులు చేసినా ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు చేయలేదని ఆరోపించారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామన్న హామీని విస్మరించిందని మండిపడ్డారు.

# సోషల్ మీడియాలో రేవంత్‌పై దుష్ప్రచారం

## ఇద్దరు యూట్యూబర్లను అరెస్ట్ చేసిన పోలీసులు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** సామాజిక మాధ్యమాల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వీడియోలు పోస్టు చేసిన ఇద్దరు యూట్యూబర్‌లను పోలీసులు అరెస్టు చేశారు. కేసు వివరాలను సైబర్ క్రైమ్ అదనపు సీపీ విశ్వప్రసాద్ మీడియాకు వెల్లడించారు. 'నిప్పు కోడి' అనే ఎక్స్ హ్యాండిల్‌లో సీఎంను తిడుతున్న వీడియో వైరల్‌గా మారిందని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి కైలాష్ ఫిర్యాదు చేశారు. పల్స్ టీవీకి చెందిన ఓ రిపోర్టర్ గుర్తు తెలియని వ్యక్తిని ఇంటర్వ్యూ చేశారు. అందులో మాట్లాడిన వ్యక్తి సీఎం రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. పల్స్ టీవీ ఉద్దేశ పూర్వకంగానే ఈ వ్యాఖ్యలు చేయించిందని దర్యాప్తులో గుర్తించాం. పల్స్ టీవీలో వచ్చిన ఈ వీడియోను 'నిప్పుకోడి' అనే ఎక్స్ హ్యాండిల్‌లో ట్రోల్ చేశారు. కేసు దర్యాప్తు చేసి ఆ టీవీ ఛానెల్ సీఈవో, జర్నలిస్ట్ రేవతితో పాటు పల్స్ టీవీ ప్రతినిధి బండి సంధ్య అలియాస్ తన్వి యాదవ్‌ను అరెస్ట్ చేశాం. టీవీ కార్యాలయంలో సోదాలు నిర్వహించి రెండు ల్యాప్ టాప్‌లు, రెండు హార్డ్ డిస్క్‌లు, ఒక లోగో, ఒక రూటర్, 7 సీపీయూలు స్వాధీనం చేసుకున్నాం. రేవతిపై గతంలో బంజారాహిల్స్, ఎల్‌బీనగర్‌లో కేసులు ఉన్నాయి' అని అదనపు సీపీ విశ్వప్రసాద్ తెలిపారు.

# గవర్నర్ ప్రసంగంలో పస లేదు

## బిజెపి పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

హైదరాబాద్,మార్చి12(ఆర్ఎన్ఎ):గవర్నర్ ప్రసంగం విజనరీ డాక్యుమెంట్‌గా ఉంటుందని ఆశించామని.. ప్రసంగమంతా పూర్తి డొల్ల అని అసెంబ్లీలో బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. గవర్నర్ ప్రసంగంలో వాస్తవాలు లేవని, ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు. చేయని పనులు చేసినట్లుగా గవర్నర్ ప్రసంగం ఉందన్నారు. రైతు రుణమాఫీ పూర్తిగా జరిగిందనేది అవాస్తవం అన్నారు. ఏవీ ఇవ్వకున్నా.. అన్ని ఇస్తున్నట్లు గవర్నర్ ప్రసంగంలో పేర్కొన్నారన్నారు. మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2,500 విద్యార్థినులకు స్కూటీలు ఇచ్చారా? అని నిలదీశారు. అబద్దాల పునాదుల మీద ప్రసంగం ఉందని.. నిరుద్యోగ సాధికారిత అని మోసపూరిత మాటలు గవర్నర్ ప్రసంగంలో పొందుపరిచారని విమర్శించారు.

# అసెంబ్లీ సమావేశాలకు విధిగా హాజరు కావాలి

## ప్రతి విషయంలోనూ అవగాహనతో ఉండాలి

## విపక్షాల విమర్శలను ధీటుగా ఎదుర్కోవాలి

## సిఎల్‌పి భేటీ సిఎం రేవంత్ స్పష్టమైన ఆదేశాలు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** : అసెంబ్లీ సమావేశాలకు అందరు ఎమ్మెల్యేలు తప్పనిసరిగా హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రతిపక్షాలు గందరగోళం చేసే ప్రయత్నం చేస్తాయని, సంయమనంతో వ్యవహరించాలని సీఎం సూచించారు. అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని పలు సూచనలు చేశారు. సభలో వ్యవహరించాల్సిన విధానంపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు. ప్రజా ప్రభుత్వంలో ఇవి రెండో పూర్తిస్థాయి బడ్జెట్ సమావేశాలని, అత్యంత కీలకమైనవిగా సీఎం స్పష్టం చేశారు. ఈ 15నెలల్లో ప్రజా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై పూర్తిగా చర్చించుకునేందుకు ఈ సమావేశాల్లో అవకాశం ఉందన్నారు. సభ్యులందరూ కచ్చితంగా రావాల్సిందేనని, ప్రతిపక్షాల విమర్శలను ధీటుగా ఎదుర్కోవాలన్నారు. సమావేశాల్లో సభ్యులంతా సమన్వయంతో ముందుకెళ్లాలన్నారు. అంశాల వారీగా ప్రిపేర్ అయి సభకు రావాలని తెలిపారు. సభ్యుల హాజరుపై ప్రభుత్వ విప్‌లు పర్యవేక్షించాలని సూచించారు. కొందరు ఎమ్మెల్యేలు అసెంబ్లీని నిర్లక్ష్యం చేస్తున్నారని ఈ సందర్భంగా సీఎం అసహనం వ్యక్తం చేశారు. హాజరైతేనే సభలో ఏం జరుగుతుందో తెలుస్తుందన్నారు. సీఎల్పీ భేటీలో మాట్లాడుతుండగా బయటకు వెళ్లిన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్‌పై సీఎం అసహనం వ్యక్తం చేశారు. కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. 'చాలామంది సీరియస్ గా పనిచేయట్లేదు. ఒకసారి గెలవడం గొప్పకాదు. మరోసారి అసెంబ్లీకి రావడమే గొప్ప. చాలా మంది బీఆర్ ఎస్ పట్ల సైలెంట్ గా ఉంటున్నారు. అలా చేస్తే మీ మీద అభ్యర్థిని పెట్టరు అనుకుంటున్నారా.. అలా అస్సలు ఊహించుకోకండి. వాళ్ల గురించి నాకు బాగా తెలుసు. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత అన్నింటికీ ధైర్యంగా ముందుకెళ్లాలి' అంటూ చెప్పుకొచ్చారు సీఎం రేవంత్.మీటింగ్ మధ్యలో నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జయవీర్ బయటకు వెళ్లడంపై సీఎం రేవంత్ సీరియస్ అయ్యారు. 'ఓ వైపు నేను ఇంత సీరియస్ గా మాట్లాడుతుంటే అతనేంటి అలా వెళ్తున్నారు. ఇంత నాన్ సీరియస్ గా ఉంటే ఎలా.. మనం మరోసారి గెలవాలంటే చాలా సీరియస్ గా పనిచేయాల్సిందే. రాజకీయాలు అంటే పిల్లలాటలు కాదు. అందరం కలిసి పనిచేస్తేనే మరోసారి మన ప్రభుత్వం వస్తుంది.

# మోహన్‌బాబుతో మాకెలాంటి భూ లావాదేవీలు లేవు

## సౌందర్య ఆస్తులతో మంచు కుటుంబానికి సంబంధం లేదు

## ఆరోపణలను తోసిపుచ్చిన సౌందర్య భర్త రఘు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** నటులు మంచు మోహన్ బాబు, సౌందర్య ఆస్తి వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. హైదరాబాద్ జల్‌పల్లిలోని మోహన్ బాబు నివాసానికి సంబంధించిన ఆరు ఎకరాల భూమిని సౌందర్య నుంచి ఆయన అక్రమంగా లాక్కున్నారని, అలాగే సౌందర్యను మోహన్ బాబు హత్య చేయించారంటూ ఖమ్మం జిల్లా పోలీసులకు ఫిర్యాదు అందిన విషయం తెలిసిందే. ఈ వార్త ఇప్పుడు పెను సంచలనం సృష్టిస్తోంది. అయితే దీనిపై సౌందర్య భర్త రఘు స్పందించారు. సౌందర్య మరణంలో మోహన్ బాబు లేదని, తమ ఆస్తిని ఆయన లాక్కున్నారనే ఆరోపణలను రఘు ఖండించారు. హైదరాబాద్‌లోని ఆస్తి విషయమై కొన్ని రోజులుగా తప్పుడు వార్తలు వస్తున్నాయని ఆయన అన్నారు. అవన్నీ నిరాధారమైన ఆరోపణలని కొట్టిపారేశారు. తన భార్య సౌందర్య నుంచి మోహన్ బాబు అక్రమంగా పొందిన ఆస్తి ఏదీ లేదని రఘు తేల్చి చెప్పారు. తనకు తెలిసినంత వరకూ మోహన్ బాబుతో తాము ఎలాంటి ఆర్థిక లావాదేవీలు జరపలేదని స్పష్టం చేశారు. మోహన్ బాబుతో తమకు 25 ఏళ్లుగా బలమైన మంచి సంబంధాలు ఉన్నాయని తెలిపారు. తన భార్య, బావ, అలాగే ఇరుకుటుంబాలు ఎల్లప్పుడూ సత్సంబంధాలు కలిగి ఉన్నట్లు చెప్పుకొచ్చారు. ఆస్తి వ్యవహారంలో జరుగుతున్న ప్రచారంలో నిజం



లేదని, తమ నుంచి ఆయన ఎలాంటి ఆస్తులూ స్వాధీనం చేసుకోలేదని మరోసారి సుస్పష్టం చేశారు. ఇలాంటి తప్పుడు వార్తలు ప్రచారం చేయె?ద్దని కోరుకుంటున్నట్లు రఘు విజ్ఞప్తి చేశారు. కాగా, 17 ఏప్రిల్ 2004న లోక్ సభ ఎన్నికల ప్రచారానికి హెలికాప్టర్‌లో వెళ్తూ ప్రముఖ నటి సౌందర్య చనిపోయిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో సౌందర్య సోదరుడు అమర్నాథ్ సైతం ప్రాణాలు కోల్పోయారు. అయితే తాజాగా ఖమ్మం జిల్లా ఏదులాపురానికి చెందిన ఎదురుగట్ల చిట్టిమల్లు అనే వ్యక్తి ఖమ్మం కలెక్టర్, రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. హైదరాబాద్ జల్‌పల్లిలో సౌందర్యకు ఆరు ఎకరాల్లో ఎస్టేట్ ఉందని, దాన్ని అమ్మాలని మోహన్ బాబు ఆమెపై ఒత్తిడి తెచ్చారని ఫిర్యాదులో పేర్కొన్నాడు. దీనికి సౌందర్య ఒప్పుకోకపోవడంతో సాక్ష్యాలు దొరకకుండా హత్య చేయించారని ఆరోపించాడు. వెంటనే మోహన్ బాబుపై క్రిమినల్ కేసు నమోదు చేయాలంటూ ఫిర్యాదు చేశాడు.

# శ్రీచైతన్యలో మూడోరోజూ దాడులు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** శ్రీ చైతన్య విద్యా సంస్థలపై ఆదాయపు పన్ను శాఖ అధికారులు తనిఖీలు మూడో రోజూ కొనసాగాయి. విద్యా సంస్థల అధినేత బొప్పన సత్యనారాయణ రావు, ఆయన కుటుంబసభ్యుల నివాసాల్లో ఐటీ అధికారుల సోదాలు జోరుగా సాగాయి. ముఖ్యంగా ఆయన కుమార్తెలైన బొప్పన సుష్మ, బొప్పన సీమ ఇళ్లలో కూడా ప్రత్యేక దర్యాప్తు జరుగుతోంది. జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 32, రోడ్ నెంబర్ 10లో ఉన్న బొప్పన సుష్మ, బొప్పన సీమ నివాసాల్లో ఐటీ అధికారులు మరింత తీవ్రంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. అక్రమ ఆర్థిక లావాదేవీలకు సంబంధించి కీలక ఆధారాలను సేకరించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఇది ఇలా ఉండగా, సోదాల సమయంలో ఇద్దరు డైరెక్టర్లు అందుబాటులో లేకపోవడం గమనార్హం. వారిరివురు వచ్చిన తర్వాత ఐటీ శాఖ మరోసారి వారి నివాసాల్లో తనిఖీలు నిర్వహించే అవకాశముందని సమాచారం. విద్యా సంస్థల ద్వారా ఆదాయపు పన్ను మోసం చేసి, ఆ నిధులను మరొకచోటికి మళ్లించారని అనుమానం నేపథ్యంలో ఈ సోదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో వారి ఆస్తులపై మరిన్ని దర్యాప్తులు కొనసాగనున్నట్లు తెలుస్తోంది.విద్యా రంగంలో పేరొందిన సంస్థపై ఈ స్థాయిలో ఐటీ దాడులు జరగడం గమనార్హం. అధిక మొత్తంలో ఆదాయపు పన్ను ఎగవేశారని, ఆ నిధులను ఇతరత్రా మార్గాల్లో మళ్లించారని అనుమానంతో అధికారులు జాగ్రత్తగా అన్ని లావాదేవీలను పరిశీలిస్తున్నారు. సోదాల అనంతరం పూర్తి వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# 20రోజులపాటు అసెంబ్లీ జరపాలి

## బిఎసి సమావేశంలో డిమాండ్ చేశాం

## మాజీ మంత్రి హరీష్ రావు వెల్లడి



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కనీసం 20 రోజులు అసెంబ్లీ నడపాలని బీఏసీలో డిమాండ్ చేశామని బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. బీఏసీ సమావేశం తర్వాత మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాజీ మంత్రి మాట్లాడుతూ.. ప్రశ్నా పత్రాలు లీక్ అయినట్లు.. అసెంబ్లీ బిజినెస్ ముందే లీక్ అవటంపై అభ్యంతరం తెలిపామన్నారు. ప్రతిపక్షాలకు మైక్ ఇవ్వొద్దని సీఎం స్వయంగా స్పీకర్‌ను బుల్డోజ్ చేస్తున్న విషయాన్ని బీఏసీలో లేవనెత్తామని తెలిపారు. సంఖ్యా బలాన్ని బట్టి బీఆర్ఎస్‌కు సభలో సమయం ఇవ్వాలని కోరామన్నారు. తమ విజ్ఞప్తికి అంగీకారం తెలిపారన్నారు. రైతాంగ సమస్యలు, తాగు సాగు నీటి సమస్యలపై చర్చించాలని కోరామని.. వివిధ ప్రాజక్టులు కూలిపోవటంపై అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేశామన్నారు. మంత్రులు సభకు ప్రిపేర్ అయ్యి రావాలని కోరామన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధికి స్పీకర్ చొరవ తీసుకుని నిధులు ఇప్పించాలని కోరినట్లు చెప్పారు. నదీ జలాల వినియోగంలో విఫలం రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీఏసీలో చెప్పామన్నారు. ఏపీ నీళ్ళు తరలించుకుపోతుంటే రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూసిందని విమర్శించారు. బిల్లులు చెల్లింపుకు 20 శాతం కమిషన్ విషయాన్ని అసెంబ్లీలో చర్చించాలని కోరినట్లు తెలిపారు. ఆరు గ్యారంటీలు అమలు చేయకపోవటం చర్చించాలని, బార్స్, వైన్స్, బెల్ట్ షాపులు పెంచటంపై చర్చించాలని కోరినట్లు చెప్పారు. ఎల్ఆర్ఎస్ ఉచిత హామీపై చర్చ జరపాలని డిమాండ్ చేశామన్నారుర. కాళేశ్వరం ప్రాజెక్టును కూలిన పిల్లర్‌ను కావాలనే నిర్లక్ష్యం చేస్తున్నారని బీఏసీలో చెప్పామన్నారు. నిరుద్యోగభృతి, జాబ్ క్యాలెండర్ పై అసెంబ్లీలో చర్చించాలని బీఏసీలో కోరినట్లు హరీష్ రావు వెల్లడించారు.

## ఎడిటోరియల్




# మరో బాదుడుకు సిద్ధమవుతున్న కేంద్రం

### యూపిఐ చెల్లింపులపై ఛార్జీలు విధించే యోచన

**యూపీఐ ఆధారిత డిజిటల్ చెల్లింపులు ఇప్పుడు అందరూ అలవాటు పడ్డారు. ప్రజలు నగదు లావాదేవీలను పక్కన పెట్టారు. మోదీ పిలుపుతో అంతా ఆన్‌లైన్‌లకు అలవాటు పడ్డారు. ప్రస్తుతం ఇలాంటి యూపీఐ, రూపే డెబిట్ కార్డులతో చేసే లావాదేవీలపై వ్యాపారులపై ఎలాంటి ఛార్జీల భారం లేదు. అయితే, త్వరలోనే ఈ లావాదేవీలపైనా మర్చెంట్ ఛార్జీలను విధించాలని కేంద్రం యోచిస్తున్నట్లు సమాచారం. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.**

ఇప్పటికే జిఎస్టీ తదితర భారాలు తప్పడం లేదు. బ్యాంకు లావాదేవీలపైనా భారం పడుతోంది. ఇవి చాలవన్నట్లుగా ఇప్పుడు యూపిఐ పేమెంట్లపై మోడీ దృష్టి పడిందని అర్థం చేసుకోవచ్చు. రానున్న రోజుల్లో పెద్ద వ్యాపారులు యూపీఐ ఆధారిత చెల్లింపులకు ఛార్జీలు చెల్లించే అంశాన్ని కేంద్రం పరిశీలిస్తోందని కథనాలు పేర్కొన్నాయి. వార్షిక ఆదాయం రూ.40లక్షలపైన ఉండే వ్యాపారులకు యూపీఐ చెల్లింపులపై మర్చెంట్ డిస్కౌంట్ రేట్ ను తిరిగి తీసుకురావాలని ప్రతిపాదిస్తూ బ్యాంకింగ్ ఇండస్ట్రీ ప్రతినిధులు ఇటీవల కేంద్రానికి అధికారిక ప్రతిపాదన పంపారు. దీనిపై కేంద్రం సానుకూలంగా స్పందించిందని ఓ బ్యాంకర్ వెల్లడించినట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. 'వీసా, మాస్టర్‌కార్డ్ వంటి డెబిట్ కార్డులు, ఇతర క్రెడిట్ కార్డులతో చేసే చెల్లింపులకు పెద్ద వ్యాపారులు ఎండీఆర్ ఛార్జీలు చెల్లిస్తున్నారు. అలాంటప్పుడు వారు యూపీఐ, రూపే డెబిట్‌కార్డు ఆధారిత లావాదేవీలకు ఎందుకు ఛార్జీలు కట్టకూడదు?' అని సదరు బ్యాంకర్ ప్రశ్నించారు. కేంద్రం కూడా ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుందని తెలిపారు. అయితే, 'టైర్డ్ ప్రైజింగ్ సిస్టమ్' ఆధారంగా ఈ లావాదేవీలపై ఛార్జీలు విధించాలని కేంద్రం యోచిస్తున్నట్లు సమాచారం. అంటే.. రూ.40లక్షల్లోపు వార్షికాదాయం ఉండే వ్యాపారులు యూపీఐ చెల్లింపులను ఉచితంగానే స్వీకరించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.అయితే, ఈ ఛార్జీలను తిరిగి తీసుకురావడం వల్ల యూజర్లపై నేరుగా ఎలాంటి ప్రభావం ఉండబోదని తెలుస్తోంది. ఎందుకంటే ఈ లావేదేవీల కోసం యూజర్ల నుంచి ఎలాంటి ఛార్జీలు వసూలు చేయబోరు. కాకపోతే దీనివల్ల వ్యాపారులు మళ్లీ నగదు చలామణికి మొగ్గు చూపే అవకాశాలున్నాయని ఆర్థిక నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. మూడేళ్ల ముందు వరకు యూపీఐ ఆధారిత చెల్లింపులకు వ్యాపారులు కొంతమొత్తం ఛార్జీలను బ్యాంకులకు కట్టాల్సి వచ్చేది. ఆయా లావాదేవీలను ప్రాసెస్ చేసేందుకు ఈ రుసుము చెల్లించేవారు. అది కూడా ఒక శాతం లోపే ఉండేది. అయితే, యూపీఐ చెల్లింపులపై ఈ ఎండీఆర్ ఛార్జీలను 2022లో కేంద్రం తొలగించింది. అనంతరం ఈ ప్రాసెసింగ్ ఖర్చులను భర్తీ చేసేందుకు బ్యాంకులు, ఫిన్‌టెక్ కంపెనీలకు కేంద్రం సబ్సిడీలు ఇస్తూ వస్తోంది. అయితే, ఈ ఏడాది బడ్జెట్‌లో ఈ సబ్సిడీని రూ.3500 కోట్ల నుంచి రూ. 437 కోట్లకు తగ్గించారు.

# చట్టసభలను చులకన చేయడం తగదు !



**చట్టసభలకు ఎన్నికైన వారు..సభకు, ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పునకు అనుగుణంగా నడుచుకోవాలి. సభలో ప్రజల పక్షాన నిలబడాలి. హోదాతో సంబంధం లేకుండా నడుచు కునేలా చూసుకోవాలి. అయితే తెలుగు రాష్ట్రాల్లో విచిత్ర పరిస్థితి నెలకొంది. ప్రతిపక్షహోదా కలిగిన బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ చట్టసభలకు రావడం లేదు. సభలో ప్రజాసమస్యలపై చర్చించడం లేదు.**

ప్రతిపక్ష హోదా ఉన్నా కూడా యాన సభకు రాకుండా మొహం చాటేస్తున్నారు. పదేళ్లపాటు సిఎంగా పని చేసిన కెసిఆర్ విపక్షానికి పరిమితం కావడంతో ఇక ప్రజలతో పనేం అన్న విధంగా వ్యవహరిస్తున్నారు. ఈ ప్రభుత్వం బాగా పనిచేయడం లేదని, ఇక అంతు తేలుస్తానని బయటనుంచి మాట్లాడుతున్నారు. కానీ సభకు వచ్చి సమసయలను ప్రస్తావించడం, తన ప్రభుత్వ హయాంలో జరిగిన మంచిచెడులను చర్చించడం జరగడం లేదు. ఇది ఓ రకంగా ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదు. అలాంటప్పుడు జీతభత్యాలు తీసుకోరాదు. నిజానికి ప్రజాప్రతినిధులకు జీతభత్యాలు, పెన్షన్లపై చర్చించాలి. వారికి కోట్లాది రూపాయలు చెల్లించాల్సిన అవసరమేముందో తేల్చాలి. ప్రజలు పన్నుల రూపంలో కట్టిన డబ్బుతో వారు సుఖాలు అనుభవిస్తున్నారు. ఇకపోతే ఎ.పి అసెంబ్లీలో జగన్ మోహన్ రెడ్డికి ప్రతిపక్ష నేత హోదా ఇచ్చే అంశం మీద ఆసక్తికర చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే. ప్రతిపక్షహోదా ఇస్తే తప్ప సభకు రానని మూర్ఖంగా వాదించడం జగన్‌కే చెల్లింది. 11 సీట్లతో ప్రతిపక్ష హోదా రావాలంటే రాదు. దానికి సభా సంప్రదాయాలు, నియమాలు ఉన్నాయి. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా, గతంలో ఎంపిగా పనిచేసిన జగన్ చట్టాల గురించి తెలుసుకోకుండా సభకు రానని చెప్పడం ఎన్నుకున్న ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదు. ప్రతిపక్షహోదా ఉన్న కెసిఆర్ రావడం లేదు..విపక్ష హోదా లేదు కనుక రాను పో అని జగన్ అంటున్నారు. ఇలాంటి నేతలను నమ్ముకుంటే ప్రజలు నట్టేట మునగడం ఖాయం. జగన్‌కి ప్రతిపక్ష హోదా ఇవ్వాలా వద్దా అనేది రాజకీయ నిర్ణయం కాదు. ఈ విషయంలో పార్లమెంటరీ సంప్రదాయాలు ఏం చెబుతున్నాయో పరిశీలించాలి. పార్లమెంటులో లేదా, అసెంబ్లీలో రాజకీయ పార్టీగా గుర్తింపు పొందాలంటే కొన్ని నిబంధనలు పాటించాలి. రాజకీయ పార్టీగా గుర్తింపు పొందితే, ఆ పార్టీ పార్లమెంటు లేదా అసెంబ్లీ ప్రాంగణంలో కొన్ని వసతులు పొందడానికి వీలుంటుంది. ఇటువంటి గుర్తింపు సభాపతి నుంచి వస్తుంది. ఎన్నికల సంఘం దగ్గర రాజకీయ పార్టీగా నమోదు చేసుకొని ఎన్నికల్లో పోటీ చేస్తాయి రాజకీయ పార్టీలు. అటువంటి పార్టీలకు చట్టసభలో ఒక సీట్ వున్నా అవి పార్లమెంటులో రాజకీయ పార్టీలుగానే కొనసాగుతాయిగానీ సభాధ్యక్షుడి గుర్తింపు వుండదు. సభాధ్యక్షుడి గుర్తింపు పొందితేనే సభా ప్రాంగణంలో కార్యాలయానికి గది కేటాయింపు వంటి వసతుల కల్పనకు అవకాశం ఉంటుంది. స్పీకర్ ఆధ్వర్యంలో పనిచేసే బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశాలకు పిలుపు వస్తుంది. వసతుల కల్పనకు నిబంధనలు వేరుగా ఉంటాయి. దీనికి సంబంధించి పార్లమెంటులో మూడు నిబంధనలు పొందుపరిచారు. వాటినే అసెంబ్లీల్లో పాటిస్తున్నారు. కనీసం పదిశాతం సీట్లు పొందిన వారికే విపక్షపార్టీగా గుర్తింపు దక్కుతుంది. గత పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీకి విపక్షహోదా దక్కలేదు. అది కావాలని ఆ పార్టీ పట్టుబట్టలేదు. ఫలితంగా పది సంవత్సరాలు లోక్‌సభలో ప్రతిపక్ష నేత అన్న వ్యవస్థ లేకుండా గడిచింది. 2014లోనూ, 2019 లోనూ కాంగ్రెస్ పార్టీ అతి పెద్ద ప్రతిపక్ష పార్టీగా ఉన్నప్పటికీ దానికి పదో వంతు సంఖ్యా బలం లేదు. పదో వంతు సంఖ్యా బలం లేనప్పుడు ప్రతిపక్ష గ్రూప్‌గా గుర్తిస్తారుగాని ప్రతిపక్ష పార్టీగా గుర్తించక పోవటం గతంలో కూడా జరిగింది. 1984లో ఇందిరా గాంధీ హత్యానంతరం జరిగిన ఎన్నికల్లో లోక్‌సభలో అతి పెద్ద ప్రతిపక్షంగా ఏ జాతీయ పార్టీ నిలువలేదు.


ప్రాతీయ పార్టీ అయిన తెలుగు దేశానికి ప్రతిపక్ష గ్రూప్ అన్న గుర్తింపు దక్కింది. అయితే చట్టంలో ప్రతిపక్ష నేతగా గుర్తింపు పొందాలంటే పదో వంతు సభ్యులుండాలన్న నిబంధన అన్నది సంప్రదాయంగా వస్తున్న నిబంధన మాత్రమే. 1977లో మొదటిసారి ప్రతిపక్ష నాయకుడు అనే వ్యవస్థ ఏర్పడింది చట్టం ద్వారా. అయితే 1977లో అప్పటి జనతా ప్రభుత్వం ప్రవేశపెట్టిన చట్టం ప్రతిపక్ష నాయకుడిగా గుర్తింపునకు కనీస సభ్యుల సంఖ్యను సూచించలేదు. సభలో అధికారపార్టీని వ్యతిరేకించే పార్టీలలో ఎక్కువమంది సభ్యులుండే పార్టీనేతను ప్రతిపక్ష నేతగా సభాధ్యక్షులు గుర్తిస్తారని పేర్కొన్నది. సభలో అధికార పక్షాన్ని వ్యతిరేకించే ప్రతిపక్ష పార్టీలు సమాన సంఖ్యా బలం కలిగి వుంటే ఏ పార్టీ నేతను ప్రతిపక్ష నాయకుడుగా గుర్తించాలనేది ఆ యా పార్టీల స్థితిగతుల ఆధారంగా సభాధ్యక్షుడు నిర్ణయిస్తారు. ఆ విధంగా సభాధ్యక్షుడి గుర్తింపు పొందిన ప్రతిపక్ష నేతకు కొన్ని సదుపాయాలు కల్పిస్తారు. సభ లోపల వెలుపలా కూడా. జీత భత్యాలు, వాహనం, సహాయ సిబ్బంది, అధికారిక నివాసం మొదలైనవి వస్తాయి.. ప్రతిపక్ష నేతకు కాబినెట్ మంత్రి హోదా కల్పించటం ఒక సంప్రదాయంగా వస్తున్నది. అయితే ఇక్కడ ముఖ్యమైన అంశం ఏమిటంటే ఒక పార్టీకి చట్టసభలో గుర్తింపు పొందటానికి అవసరమైన సభ్యులే లేకపోతే, అలాంటి పార్టీ నాయకుడికి ప్రతిపక్ష హోదా ఇచ్చే ప్రసక్తే లేదనేది 2014లో నాటి లోక్‌సభ స్పీకర్ తేల్చేశారు. ఇది రాజకీయపరమైన నిర్ణయం. ఈ వాదన 2014లో తెర మీదకు వచ్చింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పదో వంతు సభ్యులు కూడా లేరు. కాంగ్రెస్ పార్టీ దానిమీద ఏమీ రాద్ధాంతం చెయ్యలేదు. సభా కార్యకలాపాలకు దూరంగానూ లేదు. ప్రతిపక్ష నాయకుడిని సంప్రదించవలసిన ప్రతి సందర్భంలోను అప్పుడు కాంగ్రెస్ పార్టీ లోక్‌సభాపక్ష నేత అధీర్ రంజన్ చౌదరిని ప్రభుత్వం సంప్రదించింది. రాజ్యాంగ బద్ధమైన పదవులకు నియామకాలు చేసే కమిటీలో ప్రతిపక్ష నేత కూడా సభ్యుడు. ఉదాహరణకు కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి నియామకం. అటువంటి నియామకాలప్పుడు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వకున్నా నరేంద్ర మోడీ ప్రభుత్వం అధీర్ రంజన్ చౌదరిని సంప్రదించింది. ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే ప్రతిపక్షనేత హోదా కావాలని జగన్ పట్టుబట్టడం అసమంజసం. తనకు దక్కదని తెలిసి కూడా ఆ హోదా కోసం ఆరాటపడటం హుందాతనం అనిపించు కోదు. సభలో మాట్లాడటానికి కేటాయించే సమయం రాజకీయ పక్ష సభ్యుల సంఖ్యాబలం మీద ఆధారపడి ఉంటుంది. మాట్లాడే హక్కు ప్రతి సభ్యుడికీ ఉంటుంది. ఎంతసేపు అనేది సభాపతి నిర్ణయం. ప్రతిపక్షనేత గనుక కచ్చితంగా ఇంత సమయం కేటాయించాలి అన్న నిబంధన ఏమీ లేదు. తనకు 40 శాతం ఓట్లు వేసిన ప్రజల పక్షాన పోరాడాల్సిన సమయంలో హోదా ఇవ్వలేదనే వంకతో అసెంబ్లీకి రాకపోవటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. ఇది కెసిఆర్, జగన్ ఇద్దరికీ వర్తిస్తుంది. సభకు ఎన్నికయ్యాక సమావేవాలకు హాజరు కావాల్సిందే. ప్రజల పక్షాన నిలబడాల్సిందే. అంతే తప్ప తమ మూర్ఖ వాదనలతో ప్రజలను చులకన చేయడం సరికాదు.

(ఆధ్యాత్మిక చింతన)

## మెట్లు ఎక్కగానే ఇక అయ్యప్ప దర్శనం

**మార్పులకు శ్రీకారం చుట్టిన బోర్డు**

**ఈనెల 15 నుంచి అమల్లోకి నిర్ణయం**



శబరిమల అయ్యప్ప ఆలయంలోని సన్నిధానంలో 18 పవిత్ర మెట్లను అధిరోహించిన వెంటనే భక్తులు నేరుగా స్వామి దర్శనం అయ్యేలా మార్పులు చేయాలని ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు (టీడీబీ) నిర్ణయించింది. ఈ మార్పును ఈ నెల 15 నుంచి 12 రోజుల పాటు విష్ణు పూజ జరిగే రోజుల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తామని టీడీబీ అధ్యక్షుడు పి.ఎస్.ప్రశాంత్ వెల్లడించారు. ఇది విజయవంతమైతే తదుపరి మండల మకరవిళక్కు సీజన్‌లోనూ దీన్ని కొనసాగిస్తామని తెలిపారు. మెట్లను ఎక్కిన వెంటనే ప్రస్తుతం భక్తులను ఒక వంతెన మీదికి మళ్లిస్తున్నామని అక్కడ వారు కొంత సమయం క్యూలో వేచి ఉండి అనంతరం స్వామి దర్శనం కోసం మరోవైపునకు వెళ్తున్నారని ప్రశాంత్ చెప్పారు. ఈ పద్ధతిలో భక్తులకు కేవలం ఐదు సెకన్ల వరకే దర్శనభాగ్యం దక్కుతోందన్నారు. భక్తులు మెట్లు ఎక్కిన వెంటనే దర్శనం చేసుకునేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కొత్త మార్పు కారణంగా ప్రతి భక్తునికి 20 నుంచి 25 సెకన్ల పాటు దర్శనం చేసుకునే వీలు కలుగుతుందన్నారు. అలాగే మెట్లు ఎక్కగానే స్వామి దర్శనం జరిగిందన్న అనుభూతి కూడా ఉంటుందని భావిస్తున్నారు. మెట్లు ఎక్కగానే దర్శనం కలగాలని మాలధారులు కూఆ కోరుకుంటున్నారు.

# బిజెపిలో అప్పుడే కదనోత్సాహం

ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల తర్వాత తెలంగాణ రాజకీయ పరిణామాలుతమకే అనుకూలమన్న భ్రమలో కమలం నేతలు ఉన్నారు. ఇదే క్రమంలో రాష్ట్రానికి చేయాల్సిన కేంద్ర సాయంపైనా వాదప్రతివాదనలు సాగుతున్నాయి. అలాగే రానున్న రోజుల్లో మారబోతున్నాయా అనే చర్చ మొదలైంది. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల స్థానంలో కాంగ్రెస్ ఓడి, బీజేపీ గెలవడంతో ఇక తెలంగాణలో రానున్నది తమ ప్రభుత్వమే నంటూ కమలం నేతలు ధీమాలో ఉన్నారు. బిఆర్ఎస్, బిజెపిలు కుమ్మక్కయాయయని మరోవైపు కాంగ్రెస్ ఆరోపిస్తోంది. అయితే రానున్న స్థానిక ఎన్నికలతో పాటు, జిహెచ్ఎంసిలు పాగా వేయాలని బిజెపి ఉవ్విళ్లూరుతోంది. ఈ ప్రభుత్వంపై ఏడాది కాలంలోనే ప్రత్యామ్నాయం అంటూ కమలం నేతలు చెప్పుకొస్తున్నారు. ఈక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం ద్వారా బీజేపీ బలపడిందా.. రానున్న రోజుల్లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడనుందా.. తెలంగాణలో రాజకీయ పరిణామాలు మారబోతున్నాయా.. మార్పులు వస్తే భవిష్యత్తులో ఏ రాజకీయపార్టీకి కలిసొస్తుందనే చర్చ జరుగుతోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపుతో బీజేపీ శ్రేణులు మంచి ఉత్సాహంతో ఉన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే ఊపుతో పనిచేసేందుకు హైకమాండ్ కార్యాచరణ సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో సత్తా చాటడం ద్వారా రానున్న అసెంబ్లీ ఎన్నికల నాటికి కాంగ్రెస్‌కు తాము మాత్రమే ప్రత్యామ్నాయమనే ప్రజలు అసంతృప్తితో ఉన్నారని బీజేపీ ప్రచార చేస్తోంది. బిజెపికి కొత్త సారథిని ఎంపిక చేయాల్సి ఉంది. అప్పుడే పార్టీలో కొంత చలనం రాగలదని కూడా అంటున్నారు. ఈటెల, రఘునందన్ రావు, డికె అరుణల మధ్య పోటీ నడుస్తోంది. ఇందులో ఈటెల, అరుణలు ఆదినుంచి బిజెపి నేతలు కారన్నవ ఇషయం గుర్తించాలి. మరోవైపు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతుతో బీజేపీ గెలుపొందిందని, రెండు పార్టీలు కలిసి తమపై కుట్ర చేసినా తమకు గణనీయమైన సంఖ్యలో ఓట్లు వచ్చాయని కాంగ్రెస్ నేతలు చెప్పుకుంటున్నారు. అయితే బిజెపి, బిఆర్ఎస్ కలసినా కాంగ్రెస్‌ను ఏమీ చేయవని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. కాంగ్రెస్‌లో మీనాక్షి నటరాజన్ వచ్చాక మార్పు వస్తుందా అన్నది కూడా చర్చ సాగుతోంది. వీరిందరినీ ఒక్కతాటిపైకి తెస్తారా అన్నది చూడాలి. మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగ్గా.. రెండుచోట్ల బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. పోటీచేసిన ఒక స్థానంలో కాంగ్రెస్ పరాజయం చవిచూసింది. ఓవైపు బీఆర్ఎస్ పోటీకి దూరంగా ఉంది. తెలంగాణ ప్రజలు కాంగ్రెసను నమ్మడం లేదని, రానున్న రోజుల్లో తామే అభిప్రాయం ప్రజల్లో వచ్చేలనే పక్కా ఎ÷-లాన్‌తో బీజేపీ నేతలు ముందుకెళ్తున్నారు. అయితే ఇది బీజేపీకి అంత ఈజీ కాదనే అభిప్రాయాన్ని కొందరు రాజకీయ విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు. గతంలో దుబ్బాక, హుజురాబాద్ ఉప ఎన్నికల్లో గెలవడంతో పాటు జీహెచ్ఎంసీలో సత్తా చాటిన బీజేపీ అసెంబ్లీ ఎన్నికల నాటికి చతకిలపడింది. రాష్ట్ర అధ్యక్షుడి మార్పుతో బీజేపీ రన్నింగ్ రేసులో వెనక్కి వెళ్లిపోయిదనే ప్రచారం జరిగింది. దీంతో2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో బీజేపీ 8 శాసనసభస్థానాలను గెలుచుకుంది. ఆ తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో అనూహ్యంగా పుంజుకుని, 8 ఎంపీ స్థానాలను కైవసం చేసుకుంది. తాజాగా రెండు ఎమ్మెల్సీ స్థానాలు గెలవడం బీజేపీకి ప్లస్ పాయింట్‌గానే చెప్పుకోవచ్చు. ప్రస్తుతం తెలంగాణలో గతంతో పోలిస్తే బీఆర్ఎస్ బలం కొంతమేరకు తగ్గిందనే చర్చ సాగుతోంది. బీజేపీ బలపడుతున్నప్పటికీ రానున్న రోజుల్లో కాంగ్రెస్‌ను ఓడించే స్థాయిలో ఆ పార్టీ బలం పెంచుకోగలదా.. లేకుంటే బీఆర్ఎస్ తన బలాన్ని పెంచుకుని కాంగ్రెస్‌కు సవాల్ విసురుతుందా అనేది వేచి చూడాలి.

# ప్రతి దివ్యాంగుడికి యూ.డి.ఐ.డి నెంబర్ జనరేట్ చేయాలి....

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మరియు అదనపు కలెక్టర్ అరుణశ్రీ

### సదరం క్యాంపులు సజావుగా జరుగుటకు మౌలిక సదుపాయాలు కల్పించాలినిర్ణీత గడువులోగా దుస్తులు నాణ్యంగా కుట్టాలి

### యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ, స్కూల్ యూనిఫాం పై సమీక్షించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, క్రైమ్ మిర్రర్.బ్యూరోమార్చి 12:** ప్రతి దివ్యాంగుడికి యూ.డి.ఐ.డి నెంబర్ జనరేట్ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ, స్కూల్ యూనిఫాం పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సమీక్ష నిర్వహించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, దివ్యాంగులకు యు.డి.ఐ.డి కార్డుల జారీ కోసం సదరన్ క్యాంపు లను పరిమితమైన స్లాట్ లతో ఏర్పాటు చేసుకోవాలని, సదరం క్యాంపుల నిర్వహణ సమయంలో అవసరమైన పరికరాలు వైద్యులు అందుబాటులో ఉండాలని, దివ్యాంగులకు పూర్తిస్థాయిలో వసతులు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో ఉన్న దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లకు బదులుగా యూనిక్ డిసేబులిటీ ఐడి కార్డులు జారీ చేయడం జరుగుతుందని, ఇవి ఇతర రాష్ట్రాలలో కూడా ఉపయోగపడతాయని తెలుపుతూ, వీటి పై అవగాహన కలిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా సంక్షేమ అధికారికి సూచించారు. ఆసుపత్రిలో యూ.డి.ఐ.డీ నిర్ధారణ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు ఉండేలా చూడాలని, క్యాంపు తేదీ రోజు దివ్యాంగులకు కుర్చీలు త్రాగు నీరు ఇటువంటి వసతులు కల్పించాలని అన్నారు. ప్రతి దివ్యాంగుడి యొక్క వైద్యులచే ధృవీకరించిన వైకల్య శాతంతో కూడిన సదరన్ సర్టిఫికెట్ ను యూ.డి.ఐ.డి పోర్టల్ లో నమోదు చేయాలని, దివ్యాంగులకు సంబంధించి ఇతర వివరాలు సంపూర్ణంగా నమోదు చేయాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా అందుతుందని అన్నారు. గుడ్డి వారు, లో విజన్, కుష్టి వ్యాధి గ్రస్తులు, వినికిడి సమస్య గలవారు, అంగవైకల్యం గలవారు, మానసిక వైకల్యం గల వారికి వైకల్య శాతాన్ని పరిశీలించి యూ.డి.ఐ.డి కార్డులు జారీ చేయాల్సి ఉంటుందని అన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి కార్డుల కోసం మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. నూతనంగా యూ.డి.ఐ.డి కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రి లో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూ.డి.ఐ.డి కార్డు జనరేట్ చేయాలని అన్నారు.పాఠశాలలో విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తుల పనుల కోసం మహిళా సంఘాలలో గల నైపుణ్యం కలిగిన టైలర్లను గుర్తించాలని, పిల్లలకు నాణ్యమైన స్కూల్ యూనిఫాం అందించాలని అన్నారు. ఏక రూప దుస్తుల కట్టింగ్ కోసం బల్క్ కటింగ్ మిషన్, బటన్ కాజా మెషిన్ ఏర్పాటు చేసుకోవాలని, మండలంలో రెండు మూడు ప్రదేశాలలో స్టిచ్చింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి ఏక రూప దుస్తుల కుట్టు పనులు వేగవంతం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, అడిషనల్ డి ఆర్ డి ఓ రవి కుమార్, ఎఫ్ ఆర్ ఓ స్వర్ణలతసంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

### దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తా..

### సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ





ఆమనగల్లు శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి జాతర క్రీడలు ప్రారంభంలో క్రైమ్ మిర్రర్ ప్రతినిధి,వేములపల్లి: శ్రీ శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తానని, క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ అన్నారు. నల్గొండ జిల్లా, వేములపల్లి మండలము, ఆమనగల్లు గ్రామంలో కాకతీయ కాలం నుండి ప్రసిద్ధిగాంచిన శ్రీ శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి జాతరలో సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకొని ఎడ్ల పందాలు, కబడ్డీ క్రీడలను ఆయన ప్రారంభించారు. అనంతరం కబడ్డీ క్రీడాకారులను పరిచయం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. ఫ్రెండ్లీ క్రీడలు నిర్వహించుకోవాలని కోరారు. శ్రీ శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈవో మృత్యుంజయ శాస్త్రి, దేవాలయం చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు, తహసిల్దార్లు సురేష్, పుష్పలత, సిఐ పిఎన్ డి ప్రసాద్, ఎస్ఐ డి. వెంకటేశ్వర్లు, దేవాలయ ధర్మకర్తలు వాకిడి భిక్షం, పెరుమాండ్ల జోజి, ముత్యాల యుగంధర్, లోండ కలమ్మ ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి బంటు చొక్కాయ్య గౌడ్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు పత్తిపాటి స్వరాజ్యలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లంపట్ల ప్రవీణ్, పెరుమాండ్ల నాగేష్, పిల్లల సందీప్ నాయుడు,కోల సైదులు,నార్ల అజయ్,మేక మాణిక్యం,వల్లంపట్ల అబ్రహం, కోల మల్లయ్య, చింతకాయల వీరేందర్, తదితరులు పాల్గొన్నారు...

## గ్రూప్ 2 ఫలితాల్లో ప్రాణహిత కాలనీ వాసి ప్రతిభ



**మందమర్రి టౌన్ మార్చ్ 12 క్రైమ్ మిర్రర్:** మందమర్రి పట్టణంలోని ప్రాణహిత కాలనీకి చెందిన బొడ్డు భూమయ్య పోషక్క దంపతుల కుమారుడైన బొడ్డు తిరుపతి నిన్న ప్రకటించిన గ్రూప్-2 ఫలితాల్లో 77వ ర్యాంకు సాధించి మందమర్రి పేరును రాష్ట్ర స్థాయిలో తీసుకువెళ్లాడని తెలిపారు.బొడ్డు తిరుపతి ఇంతకు పూర్వం కూడా సింగరేణి యాజమాన్యం నిర్వహించిన జే ఎం ఈ టి పరీక్షలలో 2వ ర్యాంకు సాధించి సింగరేణిలో తన ప్రయాణాన్ని మొదలు పెట్టాడని అన్నారు. ఆ తర్వాత గ్రూప్ 4 మంచి ర్యాంకు సాధించి క్యాతనపల్లి మున్సిపాలిటీలో జూనియర్ అసిస్టెంట్ గా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు. నిన్న ప్రకటించిన గ్రూప్2 ఫలితాలలో 77వ ర్యాంకు రావడంతో అతడి తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు మిత్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## గంజాయి, మాదకద్రవ్యాల నియంత్రణకు కఠిన చర్యలు: ఇన్స్పెక్టర్ మోతీరామ్



**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ :** మిర్యాలగూడ పట్టణంలో గంజాయి, మాదకద్రవ్యాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటామని వన్ టౌన్ నూతన ఇన్స్పెక్టర్ ఎం. మోతీరామ్ తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడిన ఆయన, పట్టణంలో మాదకద్రవ్యాల సరఫరిపై గట్టి నిఘా పెట్టి, అక్రమ రవాణాను పూర్తిగా అరికడతామని చెప్పారు.ఇప్పటికే మిర్యాలగూడ ప్రాంతంలో గంజాయి అక్రమ రవాణా పెరుగుతున్నట్లు గుర్తించామని, దానిని నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఆయన వివరించారు.

**ట్రాఫిక్ సమస్యలపై ప్రత్యేక దృష్టి**

వన్ టౌన్ పరిధిలోని చర్చి రోడ్డు, రాజీవ్ చౌక్ నుంచి ఈదూలగూడ వరకు ట్రాఫిక్ నియంత్రణను కట్టుదిట్టం చేయనున్నట్లు ఇన్స్పెక్టర్ మోతీరామ్ తెలిపారు. ప్రత్యేకించి సబ్ కలెక్టరేట్ వద్ద ట్రాఫిక్ జాం ఏర్పడకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

**శాంతి భద్రతల కోసం ప్రజల సహకారం అవసరం**

పట్టణంలో శాంతిభద్రతలను మెరుగుపరిచేందుకు ప్రజల సహకారం కీలకమని ఇన్స్పెక్టర్ మోతీరామ్ పేర్కొన్నారు. దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు పోలీసుల చర్యలు కొనసాగుతాయని తెలిపారు.పట్టణంలో శాంతి, భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## రిటైర్డ్ అటవీ శాఖ ఉద్యోగిని బెదిరించి రూ. 46 లక్షలు వసూలు.. ఇద్దరు అరెస్టు

**క్రైమ్ మిర్రర్,మిర్యాలగూడ:** విశ్రాంత అటవీ శాఖ ఉద్యోగిని నాలుగేళ్లుగా బెదిరిస్తూ రూ. 46 లక్షలు వసూలు చేసిన ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. మిర్యాలగూడ డీఎస్పీ కె. రాజశేఖర్ రాజు బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు.తిరుమలగిరి మండలం గట్టుమీది తండాకు చెందిన ఆంగోతు గణేష్, కుర్ర శంకర్ అనే ఇద్దరు నిందితులు, బాధితుడు మద్యం మత్తులో ఉన్న సమయంలో ఓ మహిళను అతని వద్ద ఉంచి అసభ్యకర వీడియోలు, ఫోటోలు తీశారు. ఆ వీడియోలను బయట పెడతామని బెదిరించి, 2022 నుంచి 2024 వరకు బాధితుడితో 19 ప్రామిసరీ నోట్లు రాసించుకుని మొత్తం రూ. 46 లక్షలు వసూలు చేశారు.నిందితుల బెదిరింపుల విషయం గణేష్ భార్య ప్రమీలకు తెలియడంతో, ఆమె కూడా తన కోసం బంగారు ఆభరణాలు చేయించాల్సిందిగా డబ్బు తీసుకుందని పోలీసులు తెలిపారు. అలాగే, గణేష్ బావమరిది కుర్ర శంకర్ కూడా వీడియోలతో బెదిరించి రూ. 2.55 లక్షలు తీసుకున్నాడు. ఆ డబ్బుతో బంగారం, ఎర్టిగా కారు కొన్నాడు. ఇటీవల మరో రూ. 3 లక్షలు ఇవ్వాలని, లేనిపక్షంలో చంపుతానని బెదిరించడంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.బుధవారం ఉదయం మిర్యాలగూడ హనుమాన్ పేట్ ఫ్లైఓవర్ వద్ద వాహనాల తనిఖీ సందర్భంగా నిందితులు పారిపోతుండగా పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ. 14 లక్షలు, ఎర్టిగా కారు, స్మార్ట్‌ఫోన్, ప్రామిసరీ నోట్లు స్వాధీనం చేసుకున్నారు.నిందితులపై తిరుమలగిరి సాగర్, విజయపురి టౌన్, వాడపల్లి పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నట్లు డీఎస్పీ తెలిపారు. వీరిపై రౌడీ షీట్ ఓపెన్ చేయనున్నట్లు వెల్లడించారు.ఈ కేసును ఛేదించిన ఇన్స్పెక్టర్ పి. నాగార్జున, ఎస్ఐలు హరీష్ రెడ్డి, బి. రాంబాబు, పోలీస్ కానిస్టేబుళ్లు బాలకృష్ణ, కళ్యాణ్, అక్బర్ పాషా, రామకృష్ణలను నల్లగొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు.




## అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ చలి దోన లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం



**క్రైమ్ మిర్రర్,నాంపల్లి:** నాంపల్లి మండలంలోని తుంగపాడు, టి పి గౌరారం శివరులలోని కొండపై వెలసిన శ్రీ చలిదోన లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో సందర్భంగా బుధవారం స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా భక్తులు భక్తిశ్రద్ధలతో రథోత్సవాన్ని నిర్వహించారు. ఈ నెల 9 నుంచి బ్రహ్మోత్సవాలు 13 వరకు నిర్వహించనున్నారు. బుధవారం రథోత్సవాన్ని డబ్బు చప్పుళ్ళు కోలాటాల మధ్య స్వామి వారి రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక పూలతో అలంకరించి పూజ కార్యక్రమాలు నిర్వహించి, స్వామి వారి రథానిలాగడానికి గౌరారం , తుంగఫాడ్, లింగోటం మల్లపు రాజు పల్లి గ్రామాల యువకులతో పాటు పలు గ్రామాలకు చెందిన యువకులు ఉత్సాహంగా ఈ రథోత్సవంలో పాల్గొన్నారు. ఏడాదికి ఒక్కసారి జరిగే ఈ బ్రహ్మోత్సవాలలో హైదరాబాద్, మహబూబ్నగర్, రంగారెడ్డి జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, కానుకలు సమర్పించుకొని ఆ దేవుని ఆశీస్సులు పొందుతారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్య నిర్వాహణాధికారి జెల్లపల్లి జయ రామయ్య, ఉత్తమ కమిటీ చైర్మన్ వట్టి కోటి రవి, మాజీ సర్పంచ్ లు ఉప సర్పంచ్ లు నాయకులు కొమ్ము బిక్షం, దండిగా నరసింహ, కడారి శ్రీశైలం యాదవ్, నేతల కొండల్, ముమ్మడి కృష్ణారెడ్డి, వట్టికోటి నరేష్, మేకల దేవేందర్, చిలుకూరి బిక్షం, అధిక సంఖ్యలో పలు గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నాంపల్లి నూతన ఎంపి డి ఓ గా పల్లి వెంకట రామకృష్ణ శర్మ

### నూతన ఎంపి డి ఓ ను సత్కరించిన మండల సిబ్బంది



**క్రైమ్ మిర్రర్,నాంపల్లి:** నాంపల్లి మండలం నూతన ఎంపి డి ఓ గా పల్లి వెంకట రామకృష్ణ శర్మ బుదవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం నాంపల్లి ఎం పి డి ఓ గా పనిచేస్తున్న మేరీ స్వర్ణ కుమారి సిద్దిపేట జిల్లాకు బదిలీ అయ్యారు, సిద్దిపేట జిల్లా ములుగు మండలం ఎంపీడీవో గా పనిచేసిన శర్మ బదిలీపై నాంపల్లి మండలానికి వచ్చారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎం ఎం పి టి ఓ కు మండల కార్యాల సిబ్బంది శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల నాయకులు ప్రజలు నాంపల్లి మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ పెద్దులు, వేణు, ఆజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 31 లోపు ఎల్ఆర్ఎస్ ఫీజు వసూలు పటిష్ట కార్యాచరణ: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## అదనపు తరగతి గదిలో నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

## ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సారించాలి

## సుల్తానాబాద్ పట్టణంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి క్రైమ్ మిర్రర్ బ్యూరో, మార్చి-12:** సుల్తానాబాద్ పట్టణంలో మార్చి 31 లోపు ఎల్ఆర్ఎస్ ఫీజు వసూలు పూర్తి చేసేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. సుల్తానాబాద్ పట్టణంలో మున్సిపల్ కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి, జిల్లా పరిషత్ హై స్కూల్, ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలోని ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సుల్తానాబాద్ పట్టణంలో 1036 ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను నిబంధనల ప్రకారం ఆమోదించడం జరిగిందని, వీరిని ఫాలో అప్ చేస్తూ మార్చి 31 లోగా ఫీజు చెల్లించేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. మార్చి 31 లోపు పూర్తి స్థాయిలో ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించినట్లయితే 25% రీబెట్ లభిస్తుందని అన్నారు. పట్టణంలోని వార్డు అధికారులకు లక్ష్యాలను నిర్దేశించి ప్రతి ఒక్క దరఖాస్తుదారుడికి ఫోన్ చేసి తప్పనిసరిగా మార్చి 31 లోపు ఫీజు చెల్లించేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సుల్తానాబాద్ మండల హెడ్ క్వార్టర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ అక్కడ విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో జరుగుతున్న అదనపు తరగతుల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్న సేవలను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు నిర్వహించాలని, ఎమర్జెన్సీ కేసులు ఉంటే కరీంనగర్ లేదా పెద్దపల్లి ఆసుపత్రులకు తరలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జనరల్ ఓపి సంఖ్య పెరిగేలా చూడాలని అన్నారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పారిశుధ్య నిర్వహణ



ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలోని ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ పరిశీలించి నిర్వాహకులతో క్యాంటీన్ నిర్వహిస్తున్న తీరు మరియు క్యాంటీన్ సంబంధిత వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్, మండల విద్యాశాఖ అధికారి రాజయ్య, హెడ్మాస్టర్ శారద, ఆర్.ఎం.ఓ డాక్టర్ మహేందర్, వైద్యాధికారులు , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ డివిజనల్ ఇంజనీర్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసచారి



క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ: మిర్యాలగూడ విద్యుత్ డివిజనల్ ఇంజనీర్‌గా ఎం. శ్రీనివాసచారి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు, ముఖ్యంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు కట్టుబడి ఉంటామని తెలిపారు. యాదాద్రి భువనగిరి విద్యుత్ సర్కిల్ కార్యాలయంలో డిఇగా పని చేసిన శ్రీనివాసచారి బదిలీపై మిర్యాలగూడకు వచ్చారు. గతంలో జహీరాబాద్, గజ్వేల్ ఏడిఇగా, అనంతరం హైదరాబాద్, యాదాద్రిలో సేవలందించిన అనుభవంతో, రైతులకు మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు కృషి చేస్తానని ఆయన చెప్పారు. మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ఆయకట్టు ప్రాంతంలోని బోరు మోటార్లు, ఎత్తిపోతల పథకాల కోసం రోజుకు 18 గంటలు నిరంతర విద్యుత్ సరఫరా చేయడానికి చర్యలు తీసుకుంటామని శ్రీనివాసచారి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ కోట విజయ్ కుమార్ పాల్గొన్నారు. కాగా, మిర్యాలగూడ విద్యుత్ డివిజన్‌లో డివిజనల్ ఇంజనీర్ల తరచు బదిలీ కావడం గమనార్హం.

# ప్రతి ఒక్కరూ చెత్తను వేరు చేసి ఇవ్వాలి

### బీజేఎంసీ కమిషనర్ శరత్ చంద్ర



**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** ప్రతి ఒక్కరూ చెత్తను వేరు చేసి ఇవ్వాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అన్నారు. బుధవారం కార్పోరేషన్ పరిధిలోని మూడవ డివిజన్ లోని హైదర్షాకోట్, 4వ డివిజన్ లోని భాగ్య నగర్ కాలనీ, 5 వ డివిజన్ లోని మాధవి నగర్ కాలనీలో డోర్ టు డోర్ చెత్త సేకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ శరత్ చంద్ర మాట్లాడుతూ.. తడి, పొడి, హానికర చెత్తను వేరు చేసి స్వేచ్ఛ ఆటోకు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు మల్లేష్, కృష్ణ, రాము పాల్గొన్నారు..

# విద్యార్థినిలకు టిఫిన్ బాక్సుల అందజేత






**గండిపేట్(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో మానవ సేవే మాధవ సేవా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో సేవా భారతీ వైదేవి కిషోరి వికాస్ కేంద్రంకి చెందిన 11 నుండి 16 సంవత్సరాల వయసున్న విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి తమ ప్రతిభను చాటారు. కార్యక్రమంలో కొంపల్లి జగదీశ్ విద్యార్థినుల ప్రోత్సాహం కోసం టిఫిన్ బాక్సులు అందజేశారు. ఈ సందర్భంగా కొంపల్లి జగదీష్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు యువతిలో నూతన ఉత్సాహాన్ని కలిగిస్తాయన్నారు. విద్యతో పాటు సాంస్కృతిక అభివృద్ధికి కూడా సముచితమైన ప్రోత్సాహం లభించాలి. బాలికలు అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు మేము అండగా ఉంటాం అని అన్నారు. సంస్థ చైర్మన్ ఏర్వ కుమారస్వామి కేంద్రాన్ని సందర్శించి, ప్రతిభ చూపిన విద్యార్థినులను స్వయంగా బహుమతులతో గౌరవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంస్కృతిక మరియు విద్యా కార్యక్రమాల్లో బాలికల భాగస్వామ్యం ఎంతో ముఖ్యం. ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలు వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో సహాయపడతాయి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పర్యవేక్షక స్వప్న, నిర్వాహక రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధ తాళలేక వ్యక్తి ఆత్మహత్య

**చౌటుప్పల్, మార్చి 12, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** అప్పుల బాధ తాళలేక వ్యక్తి మృతి చెందిన ఘటన చౌటుప్పల్ మండలం తంగడపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తంగడపల్లి గ్రామానికి చెందిన అంతటి జగన్ (45), వృత్తిరీత్యా వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. తనకున్నటువంటి వ్యవసాయ భూమిలో బోర్లు, పలు పంటలకు గాను తెచ్చినటువంటి అప్పులకు వడ్డీలు కట్టలేక, అప్పుల వేదన భరించలేక ఈనెల 2న పొలానికి వెళ్తున్నానని చెప్పి పొలం దగ్గర ఉన్నటువంటి హామ్లా అనే క్రిమిసంహారక మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డాడు. జగన్ పురుగుల మందు తాగిన విషయాన్ని తన చెల్లెలు అయినటువంటి రాజకుమారికి తెలిపాడు. అట్టి విషయాన్ని రాజకుమారి కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో హుటాహుటిన కుటుంబ సభ్యులు పొలం దగ్గర వెళ్లి చూడగా జగన్ అక్కడ అపస్మారక స్థితిలో ఉండడం చూసి చౌటుప్పల్ ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు. జగన్ పరిస్థితి విషమించడంతో అక్కడి వైద్యులు మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని కామినేని హాస్పిటల్ కి తరలించారు. జగన్ పరిస్థితి విషమించడంతో అక్కడి వైద్యులు యశోద హాస్పిటల్ కి తీసుకెళ్లవలసిందిగా తెలుపగా. యశోద హాస్పిటల్ ఆసుపత్రికి తరలించిన ఫలితం లేకపోవడంతో మెరుగైన చికిత్స కోసం నిమ్స్ ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ ఈనెల 12న సుమారు ఉదయం 11:50 గంటలకు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు మృతుడి భార్య అంతటి పద్మ తెలిపారని అన్నారు. మృతుడి భార్య అంతటి పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ మన్మథ కుమార్ తెలిపారు.



# ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల సమస్యలు పరిష్కరించాలి



**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ సమస్యలను పరిష్కరించాలని నార్సింగి మున్సిపాలిటీ వట్టినాగులపల్లి గ్రామస్తులు విద్యుత్ అధికారులకు లకిసి వినతదిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూలక్ష్మమ్మ దేవాలయం వద్ద ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉందని, స్టాప్ వెనకాల కొత్త ట్రాన్స్‌ఫార్మర్ వేయాలని, 2వ వార్డు దాసరి సామయ్య ఇంటి ముందు ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను పైకి లేపాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి శేఖర్, బుడాల అరుణ్‌ముదిరాజ్, కొండే కృష్ణాయాదవ్, గోల లక్ష్మణ్‌యాదవ్, దుల్సన్ ఈశ్వర్‌సింగ్, మంగలి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నాం

### రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్




**గండిపేట్(క్రైం మిర్రర్):** నార్సింగి మున్సిపాలిటీ ప్రాంతం సమగ్ర అభివృద్ధి సాధించే దిశగా ప్రజల అవసరాలకు అనుగుణంగా రోడ్డు నెట్వర్కు భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తున్నామని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. కాలనీలలో దీర్ఘకాలికంగా ఉన్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారాలు చూపించనున్నామన్నారు. నార్సింగి మున్సిపల్ కార్యాలయంలో బుధవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ 81 కోట్లతో మున్సిపల్‌లో అవశ్యకమైన అభివృద్ధి పనులను త్వరితగతిన చేపట్టాలని ఆదేశించారు. ఈ పనులను త్వరితగతిన చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కమీషనర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ టి.కృష్ణమోహన్‌రెడ్డి, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బోర్రా జ్ఞానేశ్వర్‌ముదిరాజ్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణుగౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేశం, మున్సిపల్ మాజీ చైర్మన్ నాగపూర్ణశ్రీనివాస్, మాజీ వైస్ చైర్మన్ విజయబాబు, నార్సింగి పార్టీ అధ్యక్షులు అశోక్‌యాదవ్, మాజీ కౌన్సిలర్లు అమరేందర్ రెడ్డి, దుర్గేష్ యాదవ్, శివారెడ్డి, నరసింహ, డిఈ నరేష్‌కుమార్, ఏఈ శ్రీనివాస్, టిపివో మణిహారిక తదితరులు పాల్గొన్నారు.

# గండిపేట మండల కార్యాలయం ముందు ధర్నా





**గండిపేట్(క్రైం మిర్రర్):** గండిపేట మండల కార్యాలయం ముందు సీపీఐ నాయకులు ప్రజలు, కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. మండల కమిటీ సభ్యులు ఎం.అశోక్ అధ్యక్షతన నిర్వహించిన ఈ ధర్నాకు ముఖ్య అత్యిథిగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్, గండిపేట మండల కార్యదర్శి డి.ప్రవీణ్‌కుమార్‌లు హజరైయ్యారు. మండల రెవెన్యూ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణికొండ మున్సిపాలిటీ నెమలి నగర్‌లో ప్రజలకు అనేక సమస్యలు ఉన్నాయన్నారు. ఇండ్లు, ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూమ్, రేషన్ కార్డులు, వృద్ధాప్య పెన్షన్, వితంతు పెన్షన్, రోడ్డు వన్వేనే ఉన్నది బస్సు సౌకర్యం లేదన్నారు. 60 గజాల ఇండ్ల నుంచి హైవే రోడ్డుకు కొత్త రోడ్డు వేయాలన్నారు. సర్వే నెంబర్ 290లో 419 ఇండ్ల పట్టాలు ఇచ్చారని గత ప్రభుత్వం వారు మిగతా భూమి అక్రమాలకు గురవుతుందన్నారు. బడా బాబులు కబ్జా చేస్తున్నారన్నారు. వెంటనే అధికారులు చోరవ తీసుకోని కబ్జా అయిన భూమిని కాపాడాలని అక్కడ ఇల్లు లేని పేదలకు 60 గజాల చోప్పున ఇవ్వాలన్నారు. తహసీల్దార్, కలెక్టర్‌ల దృష్టికి సమస్యను తీసుకువెళ్లామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నాగేష్‌గౌడ్, లక్ష్మణ్‌కుమార్‌గౌడ్, పార్టీ సభుయలు రఘు, రామాంజనేయులు, మహేష్, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



## మహిళలు అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా ఎదగాలి

### నార్సింగి మున్సిపాలిటీ 17వవార్డు మాజీ కౌన్సిలర్ ఉషారాణి

**గండిపేట్(క్రైం మిర్రర్):** మహిళలు అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా ఎదగాలని నార్సింగి మున్సిపాలిటీ 17వవార్డు మాజీ కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. యూనైటెడ్ వే హైదరాబాద్ సహాయకులు, అంగన్‌వాడీ టీచర్లు, సూపర్‌వైజర్ల మద్దతుతో మహిళా దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ అవగాహన సెషన్‌లు, సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ రంగాలలో మహిళల సహకారాన్ని గుర్తించడం జరిగిందన్నారు. యునైటెడ్ వే హైదరాబాద్ సీఈవో రేఖశ్రీనివాసన్ ఈ కార్యక్రమంలో హజరై మహిళా సాధికారిత, నాయకత్వం గురించి స్పూరిదాయకమైన మాటలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## సీఎం సహాయ నిధి ద్వారా ఎల్‌వోసీ 5 లక్షల సహాయం అందజేత

**గండిపేట్(క్రైం మిర్రర్):** సీఎం సహాయ నిధి పేదలకు వరంగా మారుతుందని మాజీ కౌన్సిలర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి అన్నారు. మణికొండ శివపురి కాలనీకి చెందిన కె.నాగలక్ష్మి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఆరోగ్య రీత్యా వైద్యులు తప్పనిసరిగా సర్జరీ చేయాలని సూచించారు. సర్జరీకి అధిక మొత్తంలో ఖర్చులు కావడంతో బాధితురాలు ఆర్థికంగా పేదరికంగా భరించలేని పరిస్థితి ఉండడంతో ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమితద్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్‌ఓసీ 5 లక్షల రూపాయలను మంజూరు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలోని పేద, మధ్య తరగతి ప్రజలకు అతీతంగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స ఖర్చులకే ఆర్థిక సహాయాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ సహకారంతో అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బుదోళ్ల శ్రీరాములు, సీనియర్ నాయకులు జైరాజ్, శ్రావణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, నాయకులు గంగాధర్, శివగంగా, విజయ్‌రెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## క్షేమంగా ఇంటికి చేరిన కంటి ఆపరేషన్ బాధితులు



**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** ఇటీవల సుశీలమ్మ పౌండేషన్ ద్వారా ఈ నెల 9వ తేదీ ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం ద్వారా వైద్య పరీక్షలు నిర్వచించి ఆపరేషన్ కు ఎంపికైన వారిని హైదరాబాదుకు పంపించడం పంపించడం జరిగింది ఆపరేషన్ అనంతరం హైదరాబాదు నుండి క్షేమంగా మన మండలంనికి చేర్చడం జరిగింది. అదేవిధంగా ఎవరి ఇంటికి వారిని క్షేమంగా చేర్చడం జరిగింది.

## రామగుండం కమిషనరేట్.ప్రమాదానికి గురైన మహిళను హాస్పిటల్ కు తరలించిన డిసిపి

పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ బ్యూరో రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల డి సి పి ఏ భాస్కర్ ఐపిఎస్., మంచిర్యాల నుండి లక్షెట్టిపేట వైపు వెళ్తున్న సమయంలో వేంపల్లి వద్ద గుర్తు తెలియని వాహనం ప్రమాదం చేసి వెళ్లగా సదరు మహిళా రోడ్డు పై పడి ఉండడం గమనించి వాహనం ఆపి వెంటనే డీసీపీ గారు మంచిర్యాల ప్రభుత్వ హాస్పిటల్ కు స్వయంగా దగ్గర ఉండి ఆటో లో పంపించండం జరిగింది. డీసీపీ స్పందించిన తీరును వాహనదారులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు అభినందనలు తెలిపారు.






## టౌన్ ప్లానింగ్ అధికారుల ఆధ్వర్యంలో ప్రభుత్వ స్థలంగా బోర్డుల ఏర్పాటు



**గండిపేట్(క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ 8వ డివిజన్‌లో గల భవానీ కాలనీలోని పార్కు స్థలం, దేవాలయం స్థలం, వాటర్ ట్యాంకు నిర్మాణ స్థలం వద్ద టౌన్‌ప్లానింగ్ అధికారులు ప్రభుత్వ స్థలంగా బోర్డులు ఏర్పాటు చేశారు. గతంలో ఈ స్థలాలను రక్షించాలని స్థానికులు అధికాలను కోరారు. ఈ మేరకు బుధవారం ఉదయం మున్సిపల్ కమీషనర్ శరత్‌చంద్ర సూచనల మేరకు టౌన్‌ప్లానింగ్ అధికారి వాణి, రాజేంద్రనగర్ పోలీసుల సహకారంతో సర్వే నెంబర్ 10,11,12,13లో గల 1034 గజాల స్థలాన్ని అదే విధంగా సర్వే నెంబర్‌లో గల 600 గజాల దేవాలయానికి సంబంధించిన స్థలాన్ని భూ కబ్జాదారుల నుంచి కాపాడి అక్కడ ప్రభుత్వ స్థలం అని బోర్డులు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా త్వరలో పెద్ద స్థాయిలో ఈ స్థలాల్లో అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ స్థలాల్లో ప్రభుత్వం బోర్డు అని ఏర్పాటు చేసేందుకు సహకరించిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ సాగర్‌గౌడ్, మున్సిపల్ కమీషనర్ శరత్‌చంద్ర, టౌన్ ప్లానింగ్ అధికారి వాణి తదితరులకు భవానీ కాలనీ అసోసియేషన్ సభ్యులు ధన్యావాదాలు తెలిపారు.

## తాము పడిన కష్టానికి ఫలితం దక్కింది

### కోర్టు తీరు ప్రజల విజయం

గండిపేట్(క్రైం మిర్రర్): ది సిటిజన్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్‌రావు, హాల్‌మార్క్ విసినియా గౌతమ్, మైహెూం అవతార్ సుబ్బారెడ్డిలు హైకోర్టులో వేసిన పిటిషన్ నెంబర్ 5702/2025 ద్వారా వాసవి అట్లాంటీస్ వారి ఆర్‌ఎంసి ప్లాంట్‌ను వెంటనే మూసీ వేయవలసినదిగా ఆర్డర్ ఇవ్వడం జరిగింది. ది సిటిజన్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ఇక్కడి ప్రజలు దుమ్ము దూళి, వాయువు, శబ్ధ కాలుష్యంతో నానా తిప్పలు పడుతున్నారన్నారు. స్థానిక నివాసుల సహకారంతో పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టామన్నారు. తలపెట్టిన కృషి గుర్తించనప్పటికి సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారన్నారు. హై కోర్టులో గత వారం ఈ వారంలో రెండు రోజులు వాదోపవాదాలు విని ప్రజల బాగోగులను దృష్టిలో పెట్టుకోని పదివేల మందది జనాభా ఉన్నటువంటి రెండు కమ్యూనిటీ లలోని ప్రజల అనారోగ్య సమస్యలకు వారు హాస్పిటల్స్‌లో పడుతున్న ఇబ్బందులను విని ప్రజల గొంతుకు మద్దతు తెలుపుతూ తీర్పు ఇచ్చారన్నారు. ప్రజల విజయంగా పేర్కొంటూ మున్ముందు ప్రజల సమస్యలను తీర్చడానికి ది సిటిజన్స్ కౌన్సిల్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు.






## ఎలుకల మందు తాగి వ్యక్తి మృతి

### మండల ఎస్ఐ ఎస్ కృష్ణయ్య




**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, మాడుగులపల్లి:** తాగుడికి బానిసై ఎలకల మందు తాగి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మాడుగులపల్లి మండలం చిరుమర్తి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్ఐ ఎస్. కృష్ణయ్య తెలిపిన వివరాల ప్రకారంగా... నల్గొండ జిల్లా, మాడుగులపల్లి మండలం చిరుమర్తి గ్రామానికి చెందిన కొండ శ్రీను(35) తండ్రి బక్కయ్య, అను వ్యక్తి గత కొంతకాలంగా తాగుడుకు బానిసై ఈ నెల 10 న (సోమవారం) మధ్యాహ్న సమయంలో తన ఇంటి దగ్గర ఎవరు లేని సమయంలో ఎలకల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. తన భార్య రాజేశ్వరి కూలి పనికి వెళ్లి రాత్రి 8 గంటల సమయంలో తిరిగి ఇంటికి వచ్చిన తన భార్య తో నేను ఎలకల మందు తాగినానని చెప్పడం జరిగిందని తెలిపారు. దీంతో వెంటనే అతనిని చికిత్స నిమిత్తం మిర్యాలగూడ లోని ప్రభుత్వ దావకానకు తరలించారని తెలిపారు. అతని పరిస్థితి విషమంగా ఉండడంతో అదే రోజు రాత్రి నల్గొండ ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ క్రమంలో నిన్న బుధవారం ఉదయం 7 గంటల15 నిమిషాలకు చికిత్స పొందుతూ మరణించినట్లు తన భార్య కొండ రాజేశ్వరి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. ఆ ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్టు ఎస్ఐ ఎస్ కృష్ణయ్య తెలిపారు.

## రావిర్యాలలో తైబజార్ వేలం వేయడం నిలిపివేయాలి....?

### తై బజర్లో గ్రామ రైతులు పండించిన కూరగాయలు అమ్ముకుంటున్నారు

### మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రాన్ని సమర్పించిన రెట్కైతులు



**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీ రావిర్యలలో రైతులు పండించిన పంట పొలాల్లో నుండి తెచ్చిన కూరగాయలు, ఆకు కూరలు,అమ్మునుకున్నారు. వారికి ఒకరోజు గిట్టుబాటు ధర రావడంతో ఇక్కడే అమ్మకుంటున్నారు. ఇప్పుడు తైబజర్ వేలం వేస్తే రైతులకు గిట్టుబాటు ధర రాక ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని రావిర్యాల గ్రామానికీ చెందిన రెట్కైతులు అవేదన వ్యక్తం చేసారు. తైబాజర్ ఇంకా పూర్తిగా అందుబాటులోకి రాలేదని కేవలం ఆదివారం రోజు మాత్రమే కొంతమంది ఇటుకబట్టి కార్మికులు, కంపిణీలలో పనిచేసే కార్మికులు మాత్రమే కొనుగోలు చేస్తుంటారని కమిషనర్ కి తెలిపారు. రావిర్యాలలో రెట్కైతులు తప్ప దళారులు ఎవరు కూరగాయలు అమ్మకోవడానికి రారని వివరించారు ఆదివారం రోజు తైబాజర్ వేలం వేస్తే మేము ఎలా రుసుముకట్టాలి అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు రైతులను దృష్టిలో ఉంచుకొని తైబజార్ ని వేలం వేయడం నిలిపివేయాలని రావిర్యల రెట్కైతులు వినతిపత్రాన్ని సమర్పించారు.



# రోహిత్ @3

## గిల్‌కు ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు

దుబాయ్: ఇటీవలే ముగిసిన చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో 76 పరుగులతో భారత విజయంలో కీలకపాత్ర పోషించిన టీమ్‌ఇండియా సారథి రోహిత్ శర్మ ఐసీసీ వన్డే బ్యాటింగ్ ర్యాంకుల్లో మూడో ర్యాంక్‌కు ఎగబాకాడు. గత వారం ఐదో స్థానంలో ఉన్న రోహిత్.. న్యూజిలాండ్‌తో పోరులో రాణించడంతో రెండు స్థానాలు మెరుగుపరుచుకోవడమే గాక ఐదో స్థానంలో ఉన్న విరాట్ కోహ్లీని అధిగమించాడు. బ్యాటర్ల జాబితాలో శుభ్‌మన్ గిల్.. 784 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. టాప్-10లో భారత్ నుంచి గిల్, రోహిత్, కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్ (8) నలుగురు చోటు దక్కించుకున్నారు. ఫిబ్రవరి నెలకు గాను గిల్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మంత్' అవార్డు దక్కింది.





## ఈనెల 15 నుంచి సెలెక్షన్ ట్రయల్స్

ఢిల్లీ : సుమారు 15 నెలల విరామం తర్వాత తమపై విధించిన నిషేధాన్ని ఎత్తేసిన మరుసటి రోజే భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) రాబోయే ఆసియన్ చాంపియన్‌షిప్స్ కోసం సన్నాహకాలు మొదలుపెట్టింది. మార్చి 25-30 మధ్య జోర్డాన్‌లోని అమ్మన్ వేదికగా జరగాల్సి ఉన్న ఈ పోటీలకు గాను ఈనెల 15 నుంచి సెలెక్షన్ ట్రయల్స్‌ను నిర్వహించనుంది. ఢిల్లీలోని ఇందిరాగాంధీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో మెన్స్ ఫ్రీస్టయిల్, ఉమెన్స్ రెజ్లింగ్, గ్రీకో-రోమన్ స్టయిల్ విభాగాల్లో సెలెక్షన్స్ జరుగుతాయని డబ్ల్యూఎఫ్ఐ ఒక ప్రకటనలో తెలిపింది.

## ఆబిద్ అలీ అస్తమయం

### టీమిండియాకు 34 మ్యాచ్‌లలో ప్రాతినిధ్యం

### భారత్ తరఫున వన్డేల్లో తొలి బంతి వేసిన ఘనత




హైదరాబాద్: భారత మాజీ క్రికెటర్, హైదరాబాద్‌కు చెందిన సయ్యద్ ఆబిద్ అలీ (83) కన్నుమూశారు. సుదీర్ఘ కాలంగా అమెరికాలోని కాలిఫోర్నియాలో స్థిర నివాసం ఏర్పరుచుకున్న ఆయన అక్కడే తుది శ్వాస విడిచారు. 1960వ, 1970వ దశకాల్లో భారత క్రికెట్‌లో ఆల్‌రౌండర్‌గా ఆయన తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. హైదరాబాద్‌లో పుట్టి పెరిగిన ఆబిద్ అలీ అంతర్జాతీయ కెరీర్ ఎనిమిదేళ్ల పాటు సాగింది. 1967%-%1975 మధ్య కాలంలో భారత్ తరఫున 29 టెస్టుల్లో ఆయన 20.36 సగటుతో 1018 పరుగులు చేశారు.ఇందులో 6 అర్ధ సెంచరీలు ఉన్నాయి. మీడియం పేసర్ అయిన అలీ 42.12 సగటుతో 47 వికెట్లు కూడా పడగొట్టారు. ఆయన వన్డే కెరీర్ 5 మ్యాచ్‌లకే పరిమితమైంది. 5 వన్డేలు కలిపి ఆయన 93 పరుగులు చేయడంతోపాటు 7 వికెట్లు తీసుకున్నారు. అయితే ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో ఆబిద్ అలీకి ఘనమైన రికార్డు ఉంది. ఏకంగా 212 మ్యాచ్‌లు ఆడిన ఆయన 8732 పరుగులు చేయడంతో పాటు 397 వికెట్లు తీశారు. రిటైర్మెంట్ తర్వాత ఆబిద్ అలీ కొన్నేళ్ల పాటు విరామం తీసుకున్నారు. ఆ తర్వాత కోచింగ్ వైపు మళ్లారు. ఆంధ్ర రంజీ టీమ్‌తో పాటు యూఏఈ, మాల్దీవ్స్ జట్లకు ఆబిద్ అలీ కోచ్‌గా వ్యవహరించి మంచి ఫలితాలు సాధించారు. అమెరికాలో స్థిర నివాసం ఏర్పరుచుకున్న తర్వాత అక్కడి నార్త్ అమెరికా క్రికెట్ లీగ్‌లో ఆటను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించారు.

# ఫైనల్ చేరేదెవరో!

## నేడు డబ్ల్యూపీఎల్ ఎలిమినేటర్

## గుజరాత్ జెయింట్స్‌తో ముంబై ఇండియన్స్ ఢీ

రాత్రి గం. 7:30 నుంచి నుంచి 'స్టార్ స్పోర్ట్స్',




ముంబై: మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో కీలక పోరుకు రంగం సిద్ధమైంది. గురువారం జరగనున్న ఎలిమినేటర్ మ్యాచ్‌లో గుజరాత్ జెయింట్స్‌తో ముంబై ఇండియన్స్ ఆడనుంది. తాజా సీజన్‌లో ఇరు జట్ల మధ్య జరిగిన రెండు మ్యాచ్‌ల్లోనూ ముంబై జట్టునే విజయం వరించగా... ముచ్చటగా మూడోసారి కూడా గెలిచి ఫైనల్‌కు అర్హత సాధించాలని హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని ముంబై జట్టు భావిస్తోంది. మరోవైపు ఆష్లీ గార్డ్‌నర్ కెప్టెన్సీలోని గుజరాత్ జెయింట్స్ జట్టు తొలిసారి ఫైనల్ చేరాలని తహతహలాడుతోంది. లీగ్ దశలో ఆడిన 8 మ్యాచ్‌ల్లో 5 విజయాలు సాధించిన ఢిల్లీ క్యాపిటల్స్ 10 పాయింట్లు ఖాతాలో వేసుకొని పట్టిక అగ్రస్థానంలో నిలిచింది. ముంబై ఇండియన్స్ కూడా 5 మ్యాచ్‌లు నెగ్గినప్పటికీ రన్‌రేట్‌లో ముంబై కంటే మెరుగ్గా ఉన్న ఢిల్లీ జట్టు నేరుగా ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఆ జట్టుకు ఇది వరుసగా మూడో ఫైనల్ కావడం విశేషం. మరోవైపు 4 విజయాలతో 8 పాయింట్లు సాధించి గుజరాత్ జెయింట్స్ జట్టు ఎలిమినేటర్‌కు చేరింది. మాజీ చాంపియన్ ముంబై ఇండియన్స్ జట్టు అటు బౌలింగ్, ఇటు బ్యాటింగ్‌లో పటిష్టంగా కనిపిస్తోంది.

సొంతగడ్డపై మ్యాచ్ ఆడనుండటం హర్మన్‌ప్రీత్ బృందం బలాన్ని మరింత పెంచుతోంది. హేలీ మాథ్యూస్, నాట్ సివర్ బ్రంట్, అమేలియా కెర్, హర్మన్‌ప్రీత్ కౌర్, అమన్‌జ్యోత్ కౌర్, సజన, యస్తిక భాటియా రూపంలో ముంబై జట్టుకు బలమైన బ్యాటింగ్ లైనప్ ఉంది. ఓపెనర్‌గా మెరుపు ఆరంభాలు ఇస్తున్న హేలీ మాథ్యూస్... బౌలింగ్‌లోనూ కీలక వికెట్లు తీస్తూ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తోంది. ఇక బ్యాటింగ్‌లో సివర్ బ్రంట్ ఫుల్ ఫామ్ చాటుకుంటోంది. ఈ సీజన్‌లో 8 మ్యాచ్‌లాడిన సివర్... 416 పరుగులతో అత్యధిక పరుగులు చేసిన ప్లేయర్‌గా కొనసాగుతోంది. ఇందులో 4 అర్ధశతకాలు ఉన్నాయి. ఇరు జట్ల మధ్య చివరగా సోమవారం జరిగిన మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ విజృంభించింది. మిడిలార్డర్‌లో ధనాధన్ బ్యాటింగ్‌తో చెలరేగి జట్టు భారీ స్కోరుకు బాటలు వేసింది. బౌలింగ్‌లో షబ్నమ్ ఇస్మాయిల్, హేలీ మాథ్యూస్, సివర్ బ్రంట్, పారుణిక, అమేలియా, సంస్కృతి, అమన్‌జ్యోత్ కీలకం కానున్నారు. మరోవైపు ఈ సీజన్‌లో ముంబైతో ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ ఓడిన గుజరాత్... వాటికి బదులు తీర్చుకోవాలని భావిస్తోంది. ఆష్లీ గార్డ్‌నర్, బెత్ మూనీ, లిచ్‌ఫీల్డ్, డియాండ్రా డాటిన్, హర్లీన్ డియోల్ కలిసికట్టుగా కదంతొక్కాలని టీమ్ మేనేజ్‌మెంట్ ఆశిస్తోంది. గత మ్యాచ్‌లో భారీ షాట్లతో ముంబైని వణికించిన భారతి ఫూల్‌మాలి నుంచి అదే తరహా మెరుపులు కొనసాగాలని కోరుకుంటోంది. బౌలింగ్‌లో డాటిన్, తనుజ, కాశ్వీ, ప్రియ, మేఘన కీలకం కానున్నారు.



## తొలి రౌండ్‌లోనే సింధు ఔట్

### ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ చాంప్

బర్మింగ్‌హామ్: ప్రతిష్టాత్మక ఆల్ ఇంగ్లండ్ చాంపియన్‌షిప్స్ లో భారత స్టార్ షట్లర్ పీవీ సింధుకు భారీ షాక్ తగిలింది. గాయం తర్వాత కోలుకుని బరిలోకి దిగిన ఈ డబుల్ ఒలింపిక్ మెడలిస్ట్.. తొలి రౌండ్‌లోనే నిష్క్రమించి నిరాశపరిచింది. బుధవారం జరిగిన మహిళల సింగిల్స్ మొదటి రౌండ్‌లో సింధు 21-19, 13-21, 13-21తో కొరియా అమ్మాయి కిమ్ గ యున్ చేతిలో ఓటమిపాలైంది. తొలి గేమ్‌లో 20-12తో తిరుగులేని ఆధిక్యంలో ఉన్న సింధు.. ఆ తర్వాత కిమ్ అనూహ్య పోరాటంతో వెనుకడుగు వేసింది. తొలి గేమ్ ఆఖర్లో పుంజుకున్న కిమ్.. వరుసగా రెండు గేమ్‌లు గెలుచుకుని సింధును ఇంటికి పంపించింది. మిగిలిన మ్యాచ్‌ల విషయానికొస్తే.. మిక్స్‌డ్ డబుల్స్‌లో రుత్విక-రోహన్ జంట 21-10, 17-21, 24-22తో తైవాన్ జోడీ యీ హాంగ్ వీ-నికోల్ చన్‌ను మట్టికరిపించి ప్రిక్వార్టర్స్‌కు అర్హత సాధించింది. మహిళల డబుల్స్‌లో గాయత్రి-త్రిసా 21-17, 21-13తో సుంగ్ షువా యున్- చెన్ సు యు (తైవాన్)ను చిత్తు చేశారు. పురుషుల డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి ద్వయం 20-22, 18-21తో డానియల్ లడ్‌గార్డ్, మాడ్స్ వెడ్‌గార్డ్ జోడీ చేతిలో ఓటమిపాలైంది. దీంతో లీగ్ దశలోనే సాత్విక్, చిరాగ్ పోరాటం ముగిసినట్లయ్యింది.



## రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవ కమిటీ-2025 ఆధ్వర్యంలో డాక్టర్ రామయ్య వైద్యులకు సన్మానం

గండిపేట్, (క్రైమ్ మిర్రర్) : రాజేంద్రనగర్ సర్కిల్ లో జరుపుకునే జయంతి కార్యక్రమాలకు ఎల్లవేళలా సహకరించాలని రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవ కమిటీ-2025 అధ్యక్షులు ఎడ్లకాడి సూర్యం అన్నారు. ఈ మేరకు బుధవారం గోకరి అర్జున్ గౌడ్, చిన్నపిల్లల వైద్య నిపుణులు రామయ్య క్లినిక్ అధినేత డాక్టర్ ఎస్.అమరేందర్, యువ నాయకుడు బొలుమొల్ల అజయ్ లను నూతనంగా ఏర్పడ్డ రాజేంద్రనగర్ సర్కిల్ మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు ఎడ్లకాడి సూర్యం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. అనంతరం నూతన కమిటీని పరిచయం చేశారు. వారిని కలిసిన వారిలో వ్యవస్థాప అధ్యక్షులు పోయిల జీవన్ దాస్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు వనం నర్సింహా మాదిగ, ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, కోశాధికారి మంగలారం శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు పంబాల రాజు, టిఆర్ శ్రీరాములు, పచ్చ నర్సింగ్ రావు, గొడుగు సంజీవ, ఎడ్లకాడి చంద్రశేఖర్, బర్ల సుమన్, కవ్వగూడెం గౌతమ్ తదితరులు ఉన్నారు.

## టి యుడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా మొగిలి నరసింహ (చంటి) ఏకగ్రీవంగా ఎన్నిక

### ప్రతి ఒక్కరికి ఇంటి పట్టాలు వచ్చే వరకు శక్తి వంచన లేకుండా పోరాటం చేస్తాం.. మొగిలి నరసింహ హామీ



**క్రైమ్ మిర్రర్, ఎల్బీనగర్ :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (టీయూడబ్ల్యూజే-ఐజేయు) రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా దిల్సుఖ్నగర్ ప్రాంతానికి చెందిన (ఆంధ్ర జ్యోతి- ఏబీఎన్) సీనియర్ జర్నలిస్టు మొగిలి నరసింహ ( చంటి) ఏకగ్రీవ ఎన్నికయ్యారు. టీయూడబ్ల్యూజే - ఐజేయు ద్వితీయ మహాసభ అనంతరం మొహీనాబాద్ మండలం పరిధిలోని ప్రగతి రిసార్ట్స్ లో జరిగిన జిల్లా కమిటీ కార్యవర్గంలో మొగిలి నరసింహను ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ప్రకటించారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రంగారెడ్డి జిల్లా కార్యవర్గానికి, పత్రికా విలేకరులకు కృతజ్ఞతలు తెలిపారు. అర్బన్, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారంతో పాటు ఇండ్ల పట్టాలు రాని సీనియర్ జర్నలిస్టులకు ఇంటి జాగలు కేటాయించే వరకు నిస్వార్థంగా పోరాటం చేస్తానని చెప్పారు. పత్రికా విలేకరులు ఐకమత్యంగా ఉండే విధంగా చూస్తూ హక్కుల సాధన కోసం తనవంతు పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు. కమిటీ సభ్యులు, సీనియర్ జర్నలిస్టుల సహకారంతో యూనియన్ పటిష్టత కోసం శక్తి వంచన లేకుండా పోరాటం చేస్తానని నరసింహ హామీ ఇచ్చారు.

## ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి రైతు మృతి...!

జగిత్యాల బ్యూరో ముస్తాఫా (క్రైమ్ మిర్రర్): గొల్లపల్లి మండలం వెనుగుమట్ల గ్రామానికి చెందిన బండారి లక్ష్మణ్ వ్యవసాయం చేసుకుంటూ ఉపాధి నిమిత్తం కువైట్ దేశం వెళుతుంటాడు. బుధవారం ఉదయం 6 గంటలకు తన వరి పొలానికి నీరు పెడతానని తన భార్యకు చెప్పి , బావి వద్దకు వెళ్లి మోటార్ స్విచ్ ఆన్ చేయగా మోటార్ నుండి నీరు రాకపోయేసరికి, మోటర్ పైపులో నీళ్లు పోయడానికి చీరతో కట్టిన బకెట్ ను బావి ఒడ్డున ఉండి బావిలోకి వేయగా భావి దరి కూలి బావిలో పడి మరణించినాడని తన భార్య బండారు గంగవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై చిర్రా సతీష్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



## దవలవారీగా ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు

### ఫీజుల చెల్లించకుండా బకాయి పెట్టిన జగన్ ప్రభుత్వం

### మండలిలో స్వల్పకాలిక చర్చలో మంత్రి లోకేశ్ హామీ

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను దశలవారీగా చెల్లిస్తామని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. పీజీ విద్యార్థులకు గత ప్రభుత్వం తొలగించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ ను తిరిగి తీసుకువస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వమే బకాయిలు పెట్టిందని, దీనిపై చర్చించేందుకు సిద్ధమని సవాల్ చేశారు. సభలో చర్చించకుండా వైకాపా సభ్యులు బయటకు వెళ్లిపోయి తోకముడిచారని ఎద్దేవా చేశారు. విద్యాశాఖలో సంస్కరణలపై శాసన మండలిలో స్వల్ప వ్యవధి చర్చ జరిగింది. ఈ సందర్భంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సమాధానం ఇచ్చారు. జీవో 117 వల్ల 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారని లోకేశ్ ఆందోళన వ్యక్తం చేశారు. టీచర్లపై గతంలో పెట్టిన కేసులన్నింటినీ మాఫీ చేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. టీచర్లకు యాప్‌ల భారం తగ్గిస్తున్నామని, నోట్ బుక్‌లు, పుస్తకాలు, బెల్టులు, బ్యాగ్‌లు, చిక్కీల పైనా గత సీఎం జగన్ తన ఫొటో ముద్రించుకోగా.. ఇకపై ప్రభుత్వ ముద్రతోనే పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పార్టీ రంగుల్లేకుండా సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో విద్యా కిట్లు ఇస్తామన్నారు. పిల్లలకు యూనిఫాంలు మార్చి.. నాణ్యమైనవి ఇస్తున్నామన్నారు. భారం లేకుండా పుస్తకాల సంఖ్య తగ్గించినట్లు తెలిపారు. పుస్తకాలు, బ్యాగ్‌లపై ప్రభుత్వ లోగో ఉంటుంది కానీ, సీఎం, ఉప ముఖ్యమంత్రి, మంత్రి ఫొటోలు ఎక్కడా పెట్టలేదన్నారు. రాబోయే 5 ఏళ్లలో చిక్కీల కింద రూ. 240 కోట్లు, కోడి గుడ్లపై రూ.144 కోట్లు ప్రభుత్వం సేవ్ చేస్తుందని, చాలా పారదర్శకంగా టెండర్లు పిలిచి ప్రభుత్వ సొమ్ము ఆదా చేశామన్నారు. ప్రతి గ్రామానికి మోడల్ ప్రైమరీ స్కూల్‌ను ఏర్పాటు చేయాలనేది లక్ష్యమన్నారు. 1 క్లాస్ 1 టీచర్ విధానాన్ని అమలు చేయాలన్నది లక్ష్యమని, కేజీ నుంచి పీజీ వరకు సిలబస్ మానిటరింగ్ చేస్తామన్నారు.

# మహిళాసాధికారిత టిడిపి పెటెంట్



**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** తమ ప్రభుత్వంలో ఏ కార్యక్రమం చేపట్టినా మహిళలను దృష్టిలో పెట్టుకునే చేశామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. శాసనసభలో మహిళా సాధికారితపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. ఓవైపు మహిళా దినోత్సవం జరుపుకుంటున్న సమయంలోనే మహిళల పట్ల వివక్షత చూపడం జరుగుతోందన్నారు. ఎన్టీఆర్ టీడీపీ పెట్టినప్పటి నుంచి ఉమెన్ ఎంపవర్‌మెంట్‌కు కృషి చేశారని గుర్తుచేశారు. మహిళా సాధికారిత కోసం నిన్న, నేడు, రేపు టీడీపీ పనిచేస్తుందని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం జండర్ ఈక్విటీ ద్వారా ఆడవారికి సమాన అవకాశాలు కల్పించడమని తెలిపారు. మహిళా సాధికారతను మాటల్లో చెప్పడం కాదని.. చేతల్లో చేసి చూపించాలన్నారు. తెదేపాతోనే మహిళా సాధికారత ప్రారంభమైందని చెప్పారు. మహిళలకు ఆస్తిలో హక్కును తొలిసారి ఎన్టీఆర్ కల్పించారని గుర్తుచేశారు. 'తల్లి, చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వని వ్యక్తి గతంలో సీఎంగా ఉన్నారు. ఇచ్చిన ఆస్తిని కూడా వెనక్కి తీసుకునేందుకు కోర్టుకు వెళ్లారు. ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన వ్యక్తే.. తల్లి, చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వలేదు. మా ప్రభుత్వ హయాంలో తొలిసారి విద్యా, ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాం అని చంద్రబాబు అన్నారు.. దీంతో వారు బాగా చదువుకున్నారు. ప్రస్తుతం మహిళలకే ఎదురుకట్నం ఇచ్చే పరిస్థితి వచ్చింది. ఆడబిడ్డ పుడితే రూ.5 వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశాం. స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాం. డీలిమిటేషన్ పూర్తయితే సుమారు 75 మంది మహిళలు అసెంబ్లీకి వస్తారని అన్నారు. పసుపు, కుంకుమ కింద రూ.10 వేల చొప్పున రూ.9,689 కోట్లు ఇచ్చాం. మహిళలకు భద్రత, నమ్మకాన్ని కలిగించాం. తెలుదేశం పార్టీ.. తెలుగింటి ఆడపడుచుల పార్టీ. దీపం-2 కింద 3 సిలిండర్లు ఉచితంగా ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. డ్వాక్రాలో మహిళలు రూపాయి పొదుపు చేస్తే నేనూ రూపాయి ఇచ్చాను. డ్వాక్రా సంఘాల మద్దతుతో 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం చేస్తాం. రాజధాని కోసం 29 వేల మంది రైతులు 34 వేల ఎకరాలు ఇచ్చారు. భూమి అంటే సెంటిమెంట్.. ఎవరూ ఇవ్వడానికి ఇష్టపడరు. ప్రపంచంలో ఎక్కడా జరగని విధంగా 34 వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చారు. అమరావతి బతికి ఉందంటే కారణం మహిళలు చూపించిన చొరవ, తెగువేనని అన్నారు. మహిళా సాధికారిత ప్రారంభం అయ్యింది టీడీపీతోనే అని చెప్పుకొచ్చారు. 1986లో మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు ఇచ్చారన్నారు. మహిళా విద్యకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చామన్నారు. 1995లో మహిళా ఎంపవర్‌మెంట్ కోసం ఆలోచిస్తూ డ్వాక్రా ఉమెన్ ద్వారా ఎంపవర్ చేయాలని నిర్ణయించామన్నారు. విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చామని తెలిపారు. దీని వల్ల ఆడబిడ్డలు చదువుకున్నారని... వారు కూడా పనిచేయడం ప్రారంభించారన్నారు. సూర్యకుమారి ఐఏఎస్... ఆమె 1996లో గ్రూప్ వన్ ఆఫీసర్‌గా సెలెక్ట్ అయ్యి ఈరోజు మహిళా శిశు సంక్షేమ శాఖా సెక్రెటరీగా పనిచేస్తున్నారన్నారు. ఆరోజు బెనిఫిషరీ ఈరోజు వారి కోసం పాలసీలు రూపొందిస్తున్నారని.. ఇది సజీవ సాక్ష్యమని చెప్పుకొచ్చారు. పుట్టిన అమ్మాయి భారం కాదు ఇంటికి మహాలక్ష్మి అన్నామని... వారి పేరుతో ఓ 5వేలు డిపాజిట్ చేయించామని తెలిపారు. మగపిల్లలు, ఆడపిల్లలకు తేడాలేదని ఆడపిల్లలకు సైకిళ్లు కొనిచ్చినట్లు చెప్పారు.స్పీకర్‌గా ప్రతిభా భారతికి అవకాశం ఇచ్చామన్నారు. 8 శాతంతో ప్రారంభమైన రాజకీయ రిజర్వేషన్లు స్థానిక సంస్థలలో 33 శాతం అయ్యిందన్నారు. ఆడవాళ్లు మగవాళ్ళకంటే తెలివైన వారని.. ఈ విషయం చాట్ జీపీటీని అడిగినా చెపుతుందన్నారు. అమెరికా లాంటి దేశంలో కూడా మహిళల్లో సమానత్వం లేదన్నారు. ఆర్టీసీలో ఆడ కండెక్టర్‌లు చాలా బాగా పనిచేస్తున్నారని కొనియాడారు. 65 లక్షల గ్యాస్ కనెక్షన్‌లు ఆడబిడ్డలకు ఇప్పించామన్నారు. దీపం 2 కింద మూడు సిలెండర్‌లు ఇస్తున్నామని.. డ్వాక్రా సంఘాలు లేని ఊరూ లేదు, ఇల్లు లేదన్నారు. 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం చేస్తామని మహిళల అండ ఉందనే ప్రకటించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. అయిదు సంవత్సరాలు అమరావతి మహిళలు ఎంత విరోచితంగా పోరాడారని... వారు చేసిన తప్పేంటి అని అన్నారు. అమరావతి రాజధాని కోసం 29 వేల మంది రైతులు 30 వేల ఎకరాల భూమి రాజధాని కట్టుకోవడానికి ల్యాండ్ పూలింగ్ కింద ఇచ్చారన్నారు. వాలంట్రీగా వచ్చి భూములు ఇచ్చారని.. డెవలెప్మెంట్ చేశాక తిరిగి ప్లాట్‌లు ఇస్తామన్నామని తెలిపారు. ఎక్కడా జరగని ఇలాంటి గొప్ప ప్రయోగం చేస్తే మూడు రాజధానులు అని మూడు ముక్కలు ఆట ఆడారని మండిపడ్డారు. ఇదే అసెంబ్లీలో సమావేశాలు పెట్టి ఈ అసెంబ్లీకి భూమి ఇచ్చిన వ్యక్తులను హింసించారన్నారు. ఇదెక్కడి న్యాయం వాళ్ల భూమి మీద మనం కుర్చున్నామని.. వాళ్ల భూమి మీద మనం పరిపాలిస్తున్నామన్నారు. అయిదే సంవత్సరాలు వారు వీర వనితల్లా పోరాడారని కొనియాడారు. వారి ఇళ్లపై, బాత్ రూంలపై డ్రోన్‌లు ఎగరేస్తే అప్పటి పాలకులను ఏమనాలంటూ ÷ర్ అయ్యారు. న్యాయస్థానం టూ దేవస్థానం పాదయాత్ర చేస్తే వారికి భోజనం చేయడానికి హాలు ఇవ్వకుండా చేస్తే రోడ్డుపై భోజనాలు చేశారన్నారు. మహిళలు చూపిన చొరవవల్లే అమారావతి బ్రతికిందన్నారు. నేడు మరలా ఇక్కడ వారి త్యాగం మూలంగానే సమావేశాలు పెట్టుకోగలుగుతున్నామని.. అమరావతి చరిత్రలో వారి త్యాగం నిలిచిపోతుందని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

## దొంగలు కాదు.. ఘరానా దొంగ పన్నాగం

### వ్యాపారి ఇంట్లో చోరీకి మరో వ్యాపారి ప్లాన్

### కూపీలాగడంతో వ్యవహారం బట్టబయలు

**చిత్తూరు,(క్రైమ్ మిర్రర్):** చిత్తూరులో కాల్పుల ఘటనలో కీలక మలుపు చోటు చేసుకుంది. ఓ ప్రముఖ వ్యాపారి ఇంట్లో మరో ప్రముఖ వ్యాపారి దోపిడీకి పన్నాగం పన్నినట్లు పోలీసులు గుర్తించారు. చిత్తూరులోని గాంధీరోడ్డులో ఉదయం కాల్పులు కలకలం సృష్టించాయి. లక్ష్మీ సినిమా హాల్ సమీపంలో ఉన్న పుష్ప కిడ్స్ వరల్డ్ యజమాని చంద్రశేఖర్ ఇంట్లోకి దొంగల ముఠా చొరబడింది. రెండు తుపాకులతో వారు గాల్లోకి కాల్పులు జరిపారు. యజమాని అప్రమత్తమై పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో వారు అక్కడికి చేరుకుని ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్నారు. తుపాకులు, బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో యజమాని చంద్రశేఖర్‌కు గాయాలయ్యాయి. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. చంద్రశేఖర్ ఇంట్లో దోపిడీకి ఎస్ఎల్‌వీ ఫర్నిచర్ యజమాని ముఠాను ఏర్పాటు చేసినట్లు గుర్తించారు. కర్ణాటక, ఉత్తారాదికి చెందిన దుండగులు ఈ ముఠాలో సభ్యులుగా ఉన్నారు. రబ్బర్ బు÷-లలెట్లు వినియోగించే తుపాకులతో ఇంట్లో దోపిడీకి యత్నించారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు.. రెండున్నర గంటల పాటు ఆపరేషన్ నిర్వహించారు. దొంగల ముఠాను అదుపులోకి తీసుకున్నారు.

## వర్రా రవీందర్‌రెడ్డికి 14 రోజుల రిమాండ్

**జగ్గయ్యపేట,(క్రైమ్ మిర్రర్):** వైకాపా సోషల్ మీడియా కార్యకర్త వర్రా రవీందర్‌రెడ్డికి జగ్గయ్యపేట కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. కడప కేంద్ర కారాగారంలో రిమాండ్ ఖైదీగా ఉన్న రవీందర్‌రెడ్డిని ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పోలీసులు పీటీ వారెంట్‌పై మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. వైఎస్సార్ జిల్లా పులివెందులకు చెందిన రవీందర్‌రెడ్డి గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లపై అసభ్యకర పోస్టులు పెట్టారనే ఫిర్యాదుల మేరకు అతనిపై పలు కేసులు నమోదయ్యాయి. ఎన్టీఆర్ జిల్లా షేర్‌మహమ్మద్‌పేటకు చెందిన ఎనికే గోపి ఫిర్యాదు మేరకు చిల్లకల్లు పోలీసులు వర్రాపై ఐటీ యాక్ట్ ప్రకారం వివిధ సెక్షన్ల కింద కేసు పెట్టారు. ఈ కేసులో భాగంగా చిల్లకల్లు పోలీసులు కడప జైలుకు వెళ్లి అదుపులోకి తీసుకున్నారు. ముందుగా కడప జైలు అధికారులు వర్రాకు వైద్యపరీక్షలు చేయించారు. అనంతరం జగ్గయ్యపేట పోలీసులకు అప్పగించారు. బుధవారం ఆయన్ను జగ్గయ్యపేట కోర్టులో ప్రవేశ పెట్టగా.. న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ వధించారు. అనంతరం జగ్గయ్యపేట సబ్‌జైలుకు ఆయన్ను తరలించారు.

## రాష్ట్రవ్యాప్తంగా వైకాపా యువతపోరు

### ర్యాలీలు, ధర్నాలతో రాష్ట్రంలో ఆందోళన

### విజయవాడలో ఉద్రిక్తంగా మారిన పోరుబాట



**విజయవాడ,(క్రైమ్ మిర్రర్):** ఫీజుల చెల్లింపుపై వైకాపా పిలుపుతో రాష్ట్రవ్యాప్తంగా వైసిపి పోరుబాట పట్టింది. యువత పోరు పేరుతో అన్ని జిల్లాల్లో ధర్నలు, ర్యాలీలు నిర్వహించి వినతిపత్రాలు సమర్పించారు. ఈ క్రమంలో యువత పోరు పేరుతో కలెక్టరేట్‌ను ముట్టడించేందుకు వైసీపీ నేతలు ప్రయత్నించడం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. వైసీపీ నేతలు జోగి రమేష్, వెల్లంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణు, దేవినేని అవినాష్, మేయర్ భాగ్యలక్ష్మి, పోతున మహేష్, గౌతమ్ రెడ్డి వైసీపీ నేతలు కలెక్టరేట్ ముట్టడికి వచ్చారు. దీంతో వారిని పోలీసులు అడ్డుకున్నారు. అయితే బారికేడ్స్ తోసుకుని మరీ వైసీపీ నేతలు కలెక్టరేట్‌లోకి వచ్చారు. డౌన్ డౌన్ చంద్రబాబు అంటూ నినాదాలు చేశారు. ఈ క్రమంలో పోలీసులకు వైసీపీ నేతలకు మధ్య తోపులాట చోటు చేసుకుంది. కలెక్టరేట్ మూడు గేట్లను కూడా ఫ్యాన్ పార్టీ నేతలు ముట్టడించారు. చివరకు పోలీసులను తోసుకొని కలెక్టరేట్లోకి ప్రవేశించిన నేతలు.. కలెక్టర్ లేకపోవడంతో డీఆర్ఓకు వినతి పత్రం అందజేశారు. అనంతరం వైసీపీ నేతలు వెల్లంపల్లి శ్రీనివాస్, జోగి రమేష్ మీడియాతో మాట్లాడుతూ.. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పేద విద్యార్థుల ఆవేదనను కూటమి నాయకుల దృష్టికి తీసుకువచ్చే విధంగా చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఒక ఉద్యమం లాగా విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు జిల్లా కలెక్టరేట్ కార్యాలయాలకు ముట్టడిస్తున్నామన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వాలని.. కూటమీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి విద్యార్థులకు అన్యాయం చేస్తోందని విమర్శించారు. ఉచిత ఫ్రీ మెడికల్ కాలేజీలను జగన్ మోహన్ రెడ్డి అందించడానికి శ్రీకారం చుడితే, మెడికల్ సీట్లను అమ్ముకునే కూటమి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. తమ పిల్లలకు ఫీజులు కట్టడం లేదని, హాల్ టికెట్స్ ఇవ్వటం లేదని, ఎగ్జామ్స్ రాయనివ్వడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారని అన్నారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉంటే బాగుండు అని తమ బాధలు తీరేవని విద్యార్థులు బాధపడుతున్నారన్నారు. వైసీపీ నేతలు అందరం కలిపి ప్రతి జిల్లాలో కలెక్టర్ కార్యాలయాలకు వెళ్లి వినతి పత్రాలు అందిస్తున్నామని వైసీపీ నేతలు పేర్కొన్నారు.

# రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన జగన్

### మెడికల్ కాలేజీలు మంజూరు చేసిన పూర్తి చేయలే

### కేంద్రం రుణం, గ్రాంట్ల రూపంలో 4900 కోట్లు మంజూరు

### జగన్ చేతకానితనం రుజువయ్యిందన్న మంత్రి సత్యకుమార్



**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన అప్పుల రెడ్డి వైఎస్ జగన్.. రాష్ట్ర వైద్య విద్యను కూడా భ్రష్టు పట్టించారంటూ మంత్రి సత్యకుమార్ యాదవ్ మండిపడ్డారు. జగన్ ఇప్పుడు మొసలి కన్నీరు కార్చడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మోదీ ప్రభుత్వం ఏపీకి 17 మెడికల్ కాలేజీలను మంజూరు చేసి, గ్రాంట్లు, రుణ రూపంలో రూ. 4900 కోట్లిచ్చిందన్నారు. చేతకాని నాటి సీఎం జగన్ పులివెందులతో సహా, ఒక్క కాలేజీకి కూడా కావలసిన వసతులు పూర్తి చెయ్యలేదన్నారు. ఈ మేరకుమాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ విమర్శలు గుప్పించారు. జగన్‌ను అప్పుల రెడ్డి అని సంభోదిస్తూ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా నిప్పులు చెరిగారు ఏపీ మంత్రి. ఖర్చు పెట్టాల్సిన మొత్తం రూ. 8,480 కోట్లలో కేవలం 15? మాత్రమే నాలుగేళ్లలో ఖర్చు చేశారని తెలిపారు. మిగిలిన నిధుల్ని జగన్ దారి మళ్లించారని ఆరోపించారు. దాని కారణంగా రాష్ట్రం 2500 మెడికల్ సీట్లు మూల్యంగా చెల్లించాల్సి వచ్చిందన్నారు. ÷ాష్ట్రంలో పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయాలనే జగన్ కుట్ర అర్థమవుతోందన్నారు. 5 మెడికల్ కాలేజీలలో అరకొర మౌలిక వసతులతో, కేవలం పేరు కోసం ఆర్భాటంగా తరగతులు ప్రారంభించారని విమర్శించారు. చదువు చెప్పడానికి అధ్యాపకులు లేరు.. సేవలందించడానికి నర్సింగ్, పారామెడికల్ సిబ్బంది లేరన్నారు. బాలికలు ఉండడానికి వసతి భవనాల్లేవన్నారు. పులివెందుల కళాశాలకు ప్రజాధనం రూ.300 కోట్లు ఖర్చు పెట్టిన జగన్, మదనపల్లిలో రూ.500 కోట్లకు గాను రూ.30 కోట్లు కుడా ఖర్చు పెట్టలేదన్నారు. నర్సీపట్నంకు కేవలం 2 శాతం నిధులు, పాలకొల్లు కాలేజీకి సున్నా నిధులు ఖర్చు పెట్టారని మండిపడ్డారు. అన్ని మెడికల్ కాలేజీల పరిస్థితి ఇదే అని తెలిపారు. గిరిజన ప్రాంతంలో పార్వతీపురం కాలేజీ పట్ల చిత్తశుద్ధి లేని గత ప్రభుత్వం టెండర్లు కూడా పిలువలేదన్నారు. నిధులు ఖర్చు పెట్టకుండా, భవనాలు నిర్మించకుండా, బోధనా సిబ్బందికి నోటిఫికేషన్ ఇవ్వకుండా మెడికల్ కాలేజీలెలా ప్రారంభించాలని ప్రశ్నించారు. ఎలా నాణ్యమైన వైద్యవిద్యను బోధించాలని నిలదీశారు. నాలుగేళ్లలో గుర్రం నాడా మాత్రం తెచ్చి, ఏడాదిలో గుర్రం ఎందుకు తేలేదని మమ్మల్ని ప్రశ్నిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. మాజీ సీఎం చేతకానితనం ఇవాళ వైద్యవిద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు శాపంలా మారిందన్నారు. మరీ ముఖ్యంగా జీవో 108 తెచ్చి పేదలకు ప్రభుత్వ కళాశాలల్లో రూ.15,000 లకు అందాల్సిన వైద్యవిద్యను రూ. 25 లక్షల దాకా పెంచిన పేదల వ్యతిరేకి పెత్తందారు జగన్ అని దుయ్యబట్టారు. మెడికల్ కాలేజీ పురోగతి చూసినా ఏమున్నది గర్వకారణం, సమస్త కాలేజీలు పునాదులకే పరిమితమని.. ఇదీ నాలుగేళ్ల వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకమంటూ విరుచుకుపడ్డారు. మదనపల్లి, ఆదోని, అమలాపురం, బాపట్ల, పెనుకొండ, పాలకొల్లు వైద్య కళాశాలల పురోగతి చూస్తే వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయన్నారు. వీటిలో వైద్యవిద్యను ఎలా చెప్పాలో జగన్‌మోహన్ రెడ్డే చెప్పాలని మంత్రి సత్యకుమార్ వ్యాఖ్యలు చేశారు.

## ముగ్గురు ఐపిఎస్‌లపై సస్పెన్షన్ కొనసాగింపు

### మరో ఆరు నెలలు పొడగించిన ప్రభుత్వం

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ఏపీలో ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులపై సస్పెన్షన్‌ను ప్రభుత్వం మరో ఆరు నెలలు పొడిగించింది. ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు, విజయవాడ మాజీ సీపీ కాంతిరాణా , ఐపీఎస్ అధికారి విశాల్ గున్నిని గతంలో సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ గడువు ముగియడంతో సస్పెన్షన్‌ను సెప్టెంబరు 25 వరకు పొడిగిస్తున్నట్టు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. తప్పుడు కేసులో ముంబయి సినీ నటి కాదంబరీ జత్వానీని అరెస్టు చేసి, ఇబ్బందులకు గురిచేసిన వ్యవహారంలో ఈ ముగ్గురిపై పలు అభియోగాలున్నాయి. ముగ్గురూ అఖిలభారత సర్వీసు నిబంధనలు ఉల్లంఘించారన్న అభియోగాలపై రివ్యూ కమిటీ సిఫారసు తర్వాత ఐపీఎస్‌ల సస్పెన్షన్ పొడిగిస్తున్నట్టు ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

## బస్సులు ఢీకొన్నప్రమాదంలో ఇద్దరు మృతి

### మంత్రి జనార్దన్ రెడ్డి దిగ్భ్రాంతి

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** అన్నమయ్య జిల్లా రాయల్పాడు సమీపంలో రెండు ప్రైవేటు బస్సులు ఢీకొని ఇద్దరు మృతి చెందడంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన అన్నమయ్య జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిప్రమాదంలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉండటం.. 40 మందికి తీవ్ర గాయాలు కావడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన మంత్రిక్షతగాత్రులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని వైద్యాధికారులకు సూచించిన మంత్రి ప్రమాద ఘటనపై జిల్లా అధికారులను ఆరా తీసిన మంత్రిఇటువంటి ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption







# నన్ను నేను ఏ హీరోయిన్‌తోనూ పోల్చుకోను..

నోరా ఫతేహి ఐటం సాంగ్ డ్యాన్సరే కాదు, నటి కూడా! కానీ ఆమెకు ఎక్కువగా డ్యాన్సర్‌గానే గుర్తింపు. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ అభిషేక్ బచ్చన్ సరసన బి హ్యాపీ అనే సినిమాలో నటిస్తోంది. అయితే తనను ప్రతిసారి ఎవరో ఒకరితో పోల్చడం నచ్చదంటోంది బ్యూటీ. తాజాగా ఓ ఇంటర్వ్యూలో నోరా ఫతేహి మాట్లాడుతూ.. నేను ముక్కుసూటిగా మాట్లాడతాను. దాన్ని అందరూ తలపొగరు అనుకుంటారు.

**ఐటం సాంగ్స్, యాక్టింగ్..**

స్పెషల్ సాంగ్స్‌లో కనిపించనంతమాత్రాన హీరోయిన్‌గా చేయొద్దని ఎక్కడా లేదే! ప్రతి ఒక్కరూ ఐటం సాంగ్స్ చేయొచ్చు, కావాలనుకుంటే నటించనూవచ్చు. ఈ విషయంలో అందరికీ ఒకేవిధమైన న్యాయం ఉండాలి. స్పెషల్ సాంగ్స్ చూసినప్పుడు నేను ఏమని ఫీలవుతానో తెలుసా? అమ్మాయిలు ధైర్యంగా ముందడుగు వేశారు.. అందంగా కనబడుతూనే ఇలాంటి పాటల్లో కనిపించేందుకు ఏమాత్రం వెనకడుగు వేయడం లేదని సంతోషపడతాను. కానీ నచ్చని విషయం ఏంటంటే.. వారి సాంగ్ ప్రమోషన్‌కు నా పేరును వాడుకోవడం! ఏదైనా పాటను జనాల్లోకి తీసుకెళ్లాలనుకున్నప్పుడు నా పేరును లాగుతున్నారు. నోరాతో పోల్చితే చాలనుకుంటున్నారు. అన్ని పీఆర్ ఏజెన్సీ ఇదే పని చేస్తున్నాయి. కొత్త పాట రిలీజైనప్పుడల్లా నోరా కెరీర్ ముగిసినట్లే.. ఈ కొత్త బ్యూటీ నోరా కంటే 100 రెట్లు నయం.. ఇలాంటి ప్రచారాలు చేస్తున్నారు. దీని వెనక ఎవరున్నారో నాకు తెలుసు. ఇందుకోసం ఎంత డబ్బు ఖర్చు చేస్తున్నారో కూడా బాగా తెలుసు. సేమ్, ఇలాగే అవతలివారిని కిందకు లాగుతూ ప్రచారం చేద్దామని కొన్ని పీఆర్ ఏజెన్సీలు నన్ను సంప్రదించాయి. కానీ నేనందుకు ఒప్పుకోలేదు. నన్ను నేను ఎవరితోనూ పోల్చుకోలేను. ఎవరినీ కిందకు లాగడం నాకిష్టం లేదు. నా పాట రిలీజైనప్పుడు నా పనితనం, డ్యాన్స్, ఎఫర్ట్స్.. ఇవి చూసి మాత్రమే జనాలు నన్ను మెచ్చుకోవాలి అని చెప్పుకొచ్చింది. ఈ మధ్య శార్వరి, శ్రీలీల రాషా వంటి పలువురు యంగ్ హీరోయిన్లను నోరాతో పోల్చారు. అంతేకాదు వారి రాకతో నోరా కెరీర్ ఖతమైపోయిందన్న కామెంట్లు కూడా చూశాం అంటున్నారు నెటిజన్లు.

# నిద్ర పట్టడం లేదు.. కన్నీళ్ల పర్యంతమైన నటి!

ప్రముఖ కన్నడ నటి రన్యా రావు బంగారం స్మగ్లింగ్ చేస్తూ పట్టుబడింది. దుబాయ్ నుంచి బెంగళూరు చేరుకున్న ఆమెను డీఆర్ఐ అధికారులు అరెస్ట్ చేశారు. ఆమె వద్ద నుంచి దాదాపు 14 కేజీలకు పైగా బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటికే రన్యారావును అరెస్ట్ చేసిన అధికారులు రిమాండ్‌కు పంపించారు. ప్రస్తుతం రన్యా రావును డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారుల కస్టడీలో ఉన్నారు. ఈ వ్యవహారంపై మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.యితే ఇవాళ డీఆర్ఐ అధికారుల ముందు విచారణకు హాజరైన రన్యారావు కన్నీళ్ల పర్యంతమైంది. అసలు ఇందులోకి ఎందుకు వచ్చానో అంటూ తన న్యాయవాదులతో అన్నారు. నిద్రలో కూడా ఎయిర్‌పోర్ట్ గుర్తొస్తోందని.. అస్సలు నిద్రపట్టడం లేదని తెలిపింది. మానసికంగా కృంగిపోయానని తన లాయర్లతో రన్యా రావు చెప్పింది. విచారణ సందర్భంగా ఫుల్ ఎమోషనలైంది రన్యా రావు. మరోవైపు ఆమెపై ఇప్పటికే సీబీఐ అధికారులు కూడా కేసు నమోదు చేశారు. కాగా.. మాణిక్య సినిమాతో సినిమాల్లో ఎంట్రీ ఇచ్చిన రన్యా రావు కేవలం మూడు చిత్రాల్లో మాత్రమే కనిపించింది. ఈ మూవీ తెలుగు సినిమా మిర్చి రీమేక్‌గా తెరకెక్కించారు. ఆ తర్వాత పటాస్ కన్నడ రీమేక్ పటాకిలో హీరోయిన్‌గా నటించింది. తమిళంలో వాఘా మూవీ చేసింది. ఎనిమిదేళ్లుగా వెండితెరకు దూరంగా ఉంటోంది. బంగారు అక్రమ రవాణా చేస్తుండగా మార్చి 3న దుబాయ్ నుంచి వస్తుండగా కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.



# అట్టహాసంగా 'ఐఫా' ఓటీటీ అవార్డుల వేడుక..

భారతీయ సినీ పరిశ్రమలో విశేషంగా భావించే ఐఫా అవార్డుల వేడుక కనుల పండుగగా ప్రారంభమైంది. పింక్ సిటీ జైపూర్ వేదికగా రెండు రోజుల పాటు ఈ కార్యక్రమం జరగనుంది. తొలిరోజు బాలీవుడ్ సినీ తారలు, రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో పాల్గొనడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఇలాంటి అవార్డులు నటీనటుల్లో వృత్తిపట్ల మరింత పట్టుదల పెంచుతాయని అన్నారు. ఇందులో భాగంగా శనివారం రాత్రి జరిగిన ఈవెంట్‌లో ఐఫా డిజిటల్ అవార్డులను ప్రదానం చేశారు. ఓటీటీలో విశేష ఆదరణ సొంతం చేసుకున్న సినిమాలు, సిరీస్‌లకు పురస్కారాలు అందించారు. ఓటీటీ సినిమాలకు సంబంధించి ఉత్తమ నటిగా కృతిసనన్, ఉత్తమ నటుడిగా విక్రాంత్ మస్సే విజేతలుగా నిలిచారు. ఆదివారం సాయంత్రం జరగనున్న వేడుకలో చిత్ర రంగానికి సంబంధించి అవార్డులు అందజేయనున్నారు.




**టా**లీవుడ్ అందాల ముద్దుగుమ్మ సమంత గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. చూడ చక్కని అందం, ఆకట్టుకునే అందంతో ఈ భామ అందరి మనస్సులని కొల్లగొడుతూ ఉంటుంది. సమంత.. నాగ చైతన్యని ప్రేమించి పెళ్లి చేసుకొని అతని నుండి విడిపోయి ఇప్పుడు సోలోగా ఉంటుంది. నాగచైతన్యకు విడాకులిచ్చిన తర్వాత మయోసైటిస్ కు గురైన సమంత సినిమాలకు కూడా బ్రేక్ ఇచ్చింది. అయితే అంత పెద్ద వ్యాధిని కూడా ధైర్యంగా ఎదుర్కొన్న సమంత గెలిచింది. మయోసైటిస్ నుండి కోలుకున్న తర్వాత తిరిగి సినిమాలు, వెబ్ సిరీస్ లు చేస్తుంది. హైదరాబాద్ లో నివసించడం కూడా చాలావరకు తగ్గించి ముంబయిలోనే ఎక్కువగా నివసిస్తోంది.

# పెళ్లి కూతురు గెటప్‌లో సమంత

## రెండో పెళ్లికి రెడీ అయిందా?

ప్రస్తుతం ఆమె చేతిలో రెండు సినిమాలు ఉన్నాయి.ఇదే సమయంలో సమంత చాలాకాలం తర్వాత మా ఇంటి బంగారం సినిమాతో సమంత తెలుగులో రీఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమైంది..ఈ సినిమాకు సమంతనే నిర్మాతగా వ్యవహరిస్తుండడం విశేషం..సమంత తెలుగులో రీఎంట్రీ ఇవ్వనుండటంతో ఆమె అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఇక సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే సమంత ఎప్పటికప్పుడు తనకి సంబంధించిన క్యూట్ పిక్స్ షేర్ చేస్తూ ఉంటుంది. ఇందులో భాగంగా సమంత బ్రైడల్ లుక్ పిక్స్ షేర్ చేసింది. ఈ పిక్స్ నెటిజన్స్ ని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.నార్త్ సైడ్ పెళ్లి కూతురి మాదిరిగా కనిపిస్తున్న సమంతని చూసి ఈ అమ్మడు రెండో పెళ్లి చేసుకోబోతుందా, అందుకే ఇలాంటి హింట్ ఇచ్చిందా అని ముచ్చటించుకుంటున్నారు. ఏది ఏమైన సమంత క్యూట్ లుక్స్ ప్రతి ఒక్కరి మనసులని దోచుకుంటున్నాయి. బాలీవుడ్ దర్శకుడు బాలీవుడ్ దర్శకుడు రాజు నిడుమోరుతో సమంత రిలేషన్‌లో ఉందంటూ గత కొంతకాలంగా ప్రచారం జరుగుతున్నా దీనిపై క్లారిటీ రావడం లేదు. ఇటీవల వీరిద్దరు కలిసి చెట్టాపట్టాలు వేస్తున్నారు.





# అర్జున్ సన్నాఫ్ వైజయంతి

కల్యాణ్‌రామ్ నటిస్తున్న తాజా చిత్రానికి 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహిస్తున్నారు. శనివారం మహిళా దినోత్సవం సందర్భంగా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సినిమాలో విజయశాంతి ఐపీఎస్ ఆఫీసర్ పాత్రలో నటిస్తున్నారు. మండుతున్న జ్వాలల మధ్య నడిచి వస్తున్న కల్యాణ్‌రామ్, విజయశాంతి పాత్రలు కథలోని ఇంటెన్సిటీని ప్రజెంట్ చేసేలా ఉన్నాయి. %'యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం. ఇప్పటికే టాకీ పార్ట్ పూర్తయింది. త్వరలో రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తాం' అని చిత్రబృందం పేర్కొంది. సోహైల్‌ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: రామ్‌ప్రసాద్, సంగీతం: అజనీష్ లోక్‌నాథ్, నిర్మాతలు: అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు, రచన-దర్శకత్వం: ప్రదీప్ చిలుకూరి.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.